# టిటిడి ఆలయ నిర్మాణానికి అంకురార్పణ



2లో...


# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 23, మే 2023 | 16 పేజీలు




2 లో..


## తీరు మారని సర్కార్..

# నత్తనడకన ధాన్యం కొనుగోలు

### రోడెక్కుతున్న రైతన్నలు... ఓదార్చుతున్న పోలీసులు



**జమ్మికుంట, ప్రభాతవార్త:** ఆకాల వర్షాలు ముంచుకస్తున్న.. ఆరుగాలం కష్టించిన వరిధాన్యాన్ని సకాలంలో అమ్ముకుందామని రైతన్నలు కళ్లాల వద్ద, రోడ్లమీద, ఐకెపి, సహకార సంఘాల కొనుగోళ్ల కోసం వారం రోజులుగా పడిగాపులు కాస్తున్న సర్కార్ కొనుగోళ్లు నత్తనడకన కొనసాగుతున్నాయి. ఒక పక్క వాతవారణ శాఖ మరో నాలుగు రోజులల్లో అండమాన్ నికోబార్ దీవులకు నైఋతి పవనాలు ముంచుకొస్తున్నాయని హెచ్చరికలు జారీ చేస్తున్న సర్కార్ ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచకపోవడంతో పలు చోట్ల రోడెక్కిన సంఘటనలు రోజు రోజుకూ వెలుగు చూసాయి.



2 లో..

## కాంగ్రెస్ పార్టీకి

# శాపమా..? పాపమా..?

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ గత ఏడు పర్యాయాలు వరుసగా ఓటమి చెందడం నిజంగానే రాజకీయ వర్గాలను విస్మయానికి గురి చేస్తోంది. రామగుండంలో కాంగ్రెస్ పార్టీకి ఒకప్పుడు కంచుకోటగా ఒక వెలుగు వెలిగిన కాంగ్రెస్ పార్టీ ఇటీవల కాలంలో కాంగ్రెస్ పార్టీ మూడవ స్థానంలో లేదా నాల్గవ స్థానంకు పడిపోవడం, ఇంకా డిపాజిట్ కూడా దక్కించుకోవడం పెద్ద పనిగా తయారైంది.

**రామగుండంలో ఏడుసార్లు అపజయాలే**

**కాంగ్రెస్ కంచుకోటకు పునర్నిర్మాణం ఎప్పుడు నాయకులకు తక్కువ లేదు... కార్యకర్తలు అంతకు ఎక్కువే**

**రంగంలోకి దిగుతున్న రాజ్‌ఠాకూర్**

### ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకొని

# వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



2 లో..

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పదవ తరగతి పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక తరగతులను పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ తెలిపారు. సోమవారం రామగుండంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ గురుకుల కళాశాలలో బాలుర కోసం, కుందనపల్లిలో కెజిబివిలో బాలికల కోసం ఏర్పాటు చేసిన పదవ తరగతి ప్రత్యేక తరగతులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.







# తీరు మారని సర్కార్.. నత్తనడకన వరిధాన్యం కొనుగోలు

మొదటి పేజి తురువాయి..

హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, కమాలపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాలలో ధాన్యం కొనుగోళ్ల కోసం రైతులు ఇంకా ఎదురుచూస్తున్నారు. కమాలాపూర్ మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో ఐకెపి కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికి వారు తాలు, తరుగు పేరుతో కొరివి పెడుతున్నారని, తమ ధాన్యం కొనుగోళ్ల కోసం వారం రోజులుగా పడిగాపులు కాస్తున్నామని ఆగ్రహించిన రైతులు హుజురాబాద్, పర్కాల ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళనకు దిగారు. ఇప్పటికే పడిన వర్షాలతో సగం పంట రాళ్ల వాన తాకిడికి నేల రాలిపోయిందని, మిగతా వరి పంట అమ్ముకుందామంటే సహకార సంఘాలు, ఐకెపి కేంద్రాలు కొనుగోళ్ల తత్సారం చేస్తున్నారని రైతులు మండిపడ్డారు. రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడడంతో కమాలాపూర్ పోలీసులు రంగప్రవేశం చేసి రైతులతో సంప్రదింపులు జరిపి వారిని సముదాయింపజేసి రోడ్డుపై నుండి ధర్నా విరమింపజేసినప్పటికి కమాలాపూర్ మండలంలో ధాన్యం కొనుగోళ్ల వేగం ముంచుకోలేదు. హుజురాబాద్ మండలంలోని పలు గ్రామాలలో ఐకెపి కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నప్పటికి తాలు, మట్టిపెళ్ల, సంచి పేరుతో క్వింటాకు 4-5 కిలోలు తరుగు తీస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జమ్మికుంట, ఇల్లందకుంట మండలాల పరిధిలో ప్రైవేట్ కాన్వసింగ్ సెంటర్ల బ్రోకర్లు కమీషన్లకు కక్కుర్తిపడి గ్రామాలలో తిరుగుతూ ప్రజలను నగదు క్యాష్ పేరిట బురిడి కొట్టిస్తూ క్వింటాకు 1700-1800 రూపాయలకు కొనుగోలు చేస్తూ రైతుల నుండి దళారులు వరిధాన్యాన్ని దూరప్రాంతాలకు తరలిస్తున్నారు. మరోపక్క ఐకెపి, సహకార సంఘాల నుండి కొనుగోలు చేసిన వరిధాన్యాన్ని రైస్ మిల్లర్లు వారి సొంత వేబ్రిడ్జిలపై తూకాలు వేస్తూ క్వింటాకు అదనంగా మరో రెండు కిలోలు తరుగు పేరిట దోచుకుంటున్నారు. ప్రశ్నించిన రైతుల వరిధాన్యాన్ని మిల్లుల ముందు గంటల తరబడి



అవసరమనుకుంటే రెండు రోజుల పాటు ఆరుబయటనే ట్రాక్టర్లు, వ్యాన్‌లు ఆగిపోతున్నాయి. రైతుల సమస్యల గురించి వరిధాన్యం కొనుగోళ్లలో రైతులకు జరుగుతున్న నష్టం గురించి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ దృష్టిసారించకపోవడంపై రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీణవంక మండలంలో రైతులు పండించిన వరిధాన్యం 80శాతం సీడ్ కంపెనీలకు చెందిన మేల్, ఫిమేల్ వరి వంగడాలు కావడంతో సీడ్ కంపెనీల యాజమాన్యాలు వారి ఏజెంట్ల ద్వారా ఫిమేల్(ఆడ) వంగడాలను మాత్రమే ఇప్పటికి 70శాతం కొనుగోలు చేసారు. మిగతా వరిధాన్యాన్ని రైతులు ఐకెపి, సహకార సంఘాల ద్వారా అమ్ముకుంటున్నారు. ఈ మండలంలో సీడ్ కంపెనీల యాజమాన్యాలు నేరుగా రైతుల నుండి కొనుగోలు చేయడంతో రైతులకు ఇక్కడ కొంత మేరకు ఉపశమనం కలిగింది. మరో వారం రోజుల్లో పూర్తి స్థాయిలో వరికోతలు కావస్తున్నప్పటికి ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ యంత్రాంగం వేగం పెంచి రోడ్లపై పోసిన కుప్పలను త్వరితగతిన తూకాలు వేసి కొనుగోలు జరపాలని ఈప్రాంత రైతాంగం డిమాండ్ చేస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీకి శాపమా ? పాపమా ?

మొదటి పేజి తురువాయి..

అంటే ఎవరైనా నెవ్వర పోతున్నారు. రామగుండంలో కాంగ్రెస్ పార్టీకి వేల సంఖ్యలో కార్యకర్తలు, ముఖ్యమైన నాయకులు ఉండి కూడా కాంగ్రెస్ పార్టీ సాధించే ఓట్ల సంఖ్య పరిశీలిస్తే ఎంతటి వారైనా ఖంగు తినాల్సిందే. ఇక్కడ జరిగే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కూడా మెజారిటీతో గెలుపొందుతున్నారు. కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, అలాగే కౌన్సెలర్లు అధిక సంఖ్యలో విజయాలు సాధించడం కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకుల బలాన్ని ప్రదర్శిస్తారు. రామగుండంలో మరో కీలకమైన బలం ఏమిటంటే ఇక్కడ కాంగ్రెస్ పార్టీకి అనుబంధ కార్మిక సంఘాలు బలమైన శక్తిగా ఉండటం ఒక గొప్ప అవకాశంగా భావించవచ్చు. గడిచిన కాలంలో ఇక్కడ సింగరేణి కాలరీస్ సంస్థలో కార్మిక సంఘాల ఎన్నికలలో సైతం ఐఎన్‌టియుసి గుర్తింపు సంఘంగా గెలిచిన సందర్భాలు కూడా ఉన్నాయి. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి అత్యధికంగా కౌన్సెలర్లుగా గెలిచిన ఏకైక రాజకీయ పార్టీగా నిలబడినప్పటికీ మరో నలుగురైదుగురు స్వతంత్ర అభ్యర్థులను జమ కట్టలేని సందర్భాలు కూడా ఉన్నాయి. ఇక అసెంబ్లీ నియోజక వర్గం స్థాయి రాజకీయాలను పరిశీలిస్తే 1989లో జరిగిన శాసన సభ సాధారణ ఎన్నికలలో అప్పుడు మేడారం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాతంగి నర్సయ్య గెలుపొందారు. అంతకు 1983 ఆ తరువాత జరిగిన మధ్యంతర ఎన్నికలలో 1985వ సంవత్సరంలో టిడిపి పార్టీ అభ్యర్థిగా మాతంగి నర్సయ్య, మాలెం మల్లేశం ఎన్నికయ్యారు. అంతకు ముందు 1972, 1977వ సంవత్సరంలో రెండు పర్యాయాలు జి.ఈశ్వర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా హైదరాబాద్‌లో ఉండి రాజకీయాలు నడిపించారు. ఇక 1989లో మాతంగి నర్సయ్య, తరువాత జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో 1994లో జరిగిన ఎన్నికలలో స్థానిక కార్మిక నాయకులు బడికెల రాజలింగం, 1999లో యువజన నాయకులు అద్దూరి లక్ష్మణ్ కుమార్, తరువాత జరిగిన 2004లో టిఆర్ఎస్ పార్టీకి అలయన్స్ తరువాత జరిగిన 2008లో గుమ్మడి కుమారస్వామి, ఆ తరువాత మేడారం రిజర్వేషన్ పోయి నియోజక వర్గ పునర్విభజనలో రామగుండం నియోజక వర్గంగా జనరల్ క్యాటగిరిగా ప్రకటించారు. అప్పుడు 2009, 2014 సంవత్సరాలలో వరుసగా బాబర్ సలీం పాషా రెండు సార్లు తరువాత 2018వ సంవత్సరం జరిగిన సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ వరుసగా ఏడుసార్లు కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలయ్యింది. కాంగ్రెస్ పార్టీ బలమైన శక్తిగా కనిపిస్తుంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోటీ చేసిన నాయకులు కూడా ఎవరెమి తక్కువ స్థాయి కూడా కాదు. అందరూ హేమాహేమీలు అని



చెప్పవచ్చు. ఎవరైనా టిక్కెట్ ఆశించిన వారు ఉండి ఉంటారు. తప్ప పార్టీకి ద్రోహం చేసిన వారు కూడా కనపడరని చెప్పవచ్చు. అంత బలమైన శక్తిగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఎందుకు పరాయజం పాలవుతుందో ఎవరికి అంతుపట్టని సమస్యగా తయారైంది. 1989వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తే ఇప్పటి వరకు ఏనాడూ గెలవలేదు. మరి 35 సంవత్సరాల తరువాత గెలుపే



లక్ష్యంగా ముందుకు పోతుంది. అయితే రెండు సార్లు వరుసగా ఓటమి పాలయ్యారు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్. అయినా పట్టువదలని విక్రమార్కునిలా ముందుకు పోతున్నాడు మక్కాన్‌సింగ్. అయితే రామగుండంలో ఈ సారి మక్కాన్‌సింగ్‌ను ఆదరిస్తారా అని ప్రజల నాడిని పరిశీలకులు జాగ్రత్తగా చూస్తున్నారు. ముచ్చటగా మూడవ సారి రంగంలోకి దిగిన రాజుకు ఏ విధంగా ఆశీర్వదిస్తారని అందరూ ఉత్కంఠభరితంగా చూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ సారి ఫలితం సాధిస్తుందా అని కూడా రాజకీయ పరిశీలకులు అత్యంత ఆసక్తికరంగా ఎదురు చూస్తున్నారు.

## క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయి

**మహబూబాబాద్, మే22, ప్రభాతవార్త**

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని జెడ్పిచైర్మన్ కుమారి బిందు తెలిపారు. సోమవారం జిల్లాకేంద్రంలోని ఎన్‌టిఆర్ స్టేడియంలో సిఎం కప్పు క్రీడల్లో భాగంగా ఈ నెల 22నుండి 24వరకు మండలస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు జిల్లా స్థాయి క్రీడలను కలెక్టర్ శశాంకతో కలసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆంగోతు బిందు మాట్లాడుతూ.. మండలస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు జిల్లాస్థాయిలో పాల్గొంటున్నందున రాష్ట్రస్థాయిలో పాల్గొని జిల్లా కీర్తిని చాటాలన్నారు. యువతలో క్రీడల పట్ల మక్కువ పెంచేందుకు గ్రామస్థాయిలో తెలంగాణ క్రీడాప్రాంగాణాల పేరుతో క్రీడామైదానాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. యువతలో శక్తిసామర్థ్యాలు నిరూపించుకునేందుకు ఇది చక్కని అవకాశం అన్నారు. కలెక్టర్ శశాంక మాట్లాడుతూ.. సిఎం కప్పు క్రీడలు జిల్లాలో మండలస్థాయిలో 11విభాగాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాల్లో కబడ్డి, ఖోఖో, వాలీబాల్, బాస్కెట్‌బాల్, అథ్లెటిక్స్ వంటి క్రీడల్లో ఆరితేరిన వారున్నారన్నారు. మున్సిపాలిటీ అధికారులు స్టేడియం అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి చెన్నయ్య, అదనపు కలెక్టర్ డేవిడ్, జెడ్పిసీఈవో రమాదేవి, అధికారులు సూర్యనారాయణ, సుధాకర్, కమీషనర్ ప్రసన్నరాణి, ఛత్రునాయక్, రవీందర్, భారతి, క్రీడాకారులు పాల్గొన్నారు.

# టిటిడి ఆలయ నిర్మాణానికి అంకురార్పణ

మొదటి పేజి తురువాయి..

**- నగరంలో టిటిడి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన**

**- గర్భాలయ స్థలంలో నాగలిపట్టుకుని దున్నిన మంత్రి గంగుల**



**కరీంనగర్ ప్రభాతవార్త:** ఆధ్యాత్మిక చింతన, గోవిందనామస్మరణతో కరీంనగర్ పులకించిందని మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. సోమవారం కరీంనగర్ పద్మనగర్‌లో మిథున లగ్నంలో స్వామి వారి ఆలయానికి భూకర్షణంతో ఆలయ నిర్మాణానికి అంకురార్పణ చేశారు. కరీంనగర్ వాసులకు తిరుమల శ్రీవారి దర్శనం కల్పించేందుకే కరీంనగర్‌లో టిటిడి క్షేత్రాన్ని నిర్మిస్తున్నామని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్‌లో శ్రీవారి ఆలయానికి భూకర్షణంతో అంకురార్పణ జరిగింది. మంత్రి గంగుల కమలాకర్ కుటుంబ సమేతంగా హాజరుకాగా తిరుమల తిరుపతి దేవస్థానం ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం ఉదయం నుండే టిటిడి ఆలయం నిర్మించే స్థలంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో భూకర్షణ హోమం, కలశారాధన, అష్టదికాల్పకుల పూజ, మండప పూజ, కన్యకాపూజ, గోపూజ, ముత్తైదువ పూజ నిర్వహించారు. అనంతరం శ్రీవారి గర్భాలయం నిర్మించే స్థలంలో నాగలితో దున్ని నవధాన్యాలను వెదజల్లారు. ఈ కార్యక్రమంలో మంత్రి గంగుల కమలాకర్ కుటుంబ సమేతంగా హాజరు కాగా ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్‌కుమార్, కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, ఎమ్మెల్యేలు రమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు జివి రామకృష్ణారావు, మేయర్ సునీల్‌రావు, నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప ముఖ్యఅతిధులుగా హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్‌కుమార్‌లు నాగలిపట్టుకుని దున్నితే ముత్తైదువులు నవధాన్యాలను వెదజల్లారు. అనంతరం మహా పూర్ణాహుతి విశేష ఆశీర్వచనం కార్యక్రమాలను నిర్వహించారు.

## ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకొని
# వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

మొదటి పేజి తురువాయి..

సోమవారం రామగుండంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ గురుకుల కళాశాలలో బాలుర కోసం, కుందనపల్లిలో కెజిబివిలో బాలికల కోసం ఏర్పాటు చేసిన పదవ తరగతి ప్రత్యేక తరగతులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం మే 20 నుంచి జూన్ 10వ తేదీ వరకు ఉచిత భోజనం, వసతి కల్పిస్తూ అబ్బాయిల కోసం తెలంగాణ మైనారిటీ గురుకుల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో, అమ్మాయిలకు కుందనపల్లి కెజిబివిలో ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాలలో ఉన్న విద్యార్థుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జూన్ 14 నుంచి జూన్ 22 వరకు ప్రభుత్వం సప్లమెంటరీ పదవ తరగతి పరీక్షలను నిర్వహిస్తుందని, అందుబాటులో ఉన్న 20 రోజులు ప్రణాళికబద్ధంగా శ్రద్ధతో చదివి ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు. ప్రత్యేక తరగతిలో విద్యార్థులకు రూపొందించిన స్టడీ మెటీరియల్స్ అందించాలని, పూర్వపు ప్రశ్నా పత్రాలు, ముఖ్యమైన అంశాలు, అబ్జెక్టీవ్ ప్రశ్నలకు విద్యార్థులకు మరోసారి బోధించాలని, విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యా శాఖ అధికారి మాధవి, టిఎంఆర్‌జెసి బాలుర కళాశాల ప్రిన్సిపాల్ మీర్జా సిరాజ్‌బేగ్, డిప్యూటీ వార్డన్ ఎండి.ఇస్మాయిల్, సంబంధిత అధికారులున్నారు.

# గంజాయి కలిపిన మిర్చిలు, బజ్జీల విక్రయదారుల అరెస్ట్..

-ఇండ్ల మధ్యగంజాయి మొక్కల సాగు

-2.5 కిలోల గంజాయి పట్టివేత

-ఇద్దరు నిందితులు రిమాండ్

-చందుర్తి సీఐ కిరణ్‌కుమార్





కోనరావుపేట,ప్రభాతవార్త

బతుకు దెరువు కోసం వచ్చి గంజాయి కలిపిన బజ్జీలు,మిర్చిలు విక్రయిస్తున్న వ్యక్తితో పాటు మరో వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు చందుర్తి సీఐ కిరణ్‌కుమార్ తెలిపారు. సోమవారం కోనరావు పేట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఇద్దరి నిందితులను ప్రవేశపెట్టి, మాట్లాడారు. మండలంలోని నిజామాబాద్ గ్రామంలో ఉపాధి నిమిత్తం వలస వచ్చిన ఉత్తర ప్రదేశ్‌కు చెందిన రిజ్వాన్,విజయ్‌లను అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. రిజ్వాన్ గ్రామంలో బజ్జీలు, మిర్చిలు తయారిలో గంజాయిని కలిపి విక్రయించేవాడని అన్నారు. పక్కా సమాచారం మేరకు రిజ్వాన్ ఇంటి వద్దకు వెళ్లి తనిఖీ చేయగా, గంజాయి ప్యాకెట్ లభించిందని, పూర్తి విచారణ చేపట్టగా, తన ఇంటి ముందు విజయ్ అనే వ్యక్తి నుంచి కొనుగోలు చేసినట్లు తెలిందన్నారు. విజయ్ తన ఇంటి ముందు పెరటిలో గంజాయి మొక్కలను పెంచుతున్నాడనీ, అట్టి ఆకులను విజయ్ వద్ద కొనుగోలు చేసి, వాటిని ఎండబెట్టి బజ్జీ,మిర్చిలలో కలిపి స్థానికులకు విక్రయించేవాడని తెలిపారు. దీంతో స్థానికులు వాటికి బానిసలను చేశారని అన్నారు. ఇంటి ముందు ఉన్న విజయ్ ఇంటికి వెళ్లి చూడగా, గంజాయి తాగే అలవాటు ఉండడంతో విజయ్ అద్దెకు ఉంటున్న ఇంటి ముందు పెరటిలో గంజాయి విత్తనాలు చల్లి పెంచుతున్నట్లు విచారణ తెలిందన్నారు. వాటిని విజయ్ ం తాగడానికి, రిజ్వాన్‌కు విక్రయించేవాడని అన్నారు. ఈ విషయమై తహసీల్దార్ రవికాంత్ సంఘటన స్థలానికి చేరుకోని పంచనామా చేశారని పేర్కొన్నారు. వీరి వద్ద నుంచి గంజాయి ప్యాకేట్లు, గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నామని, అందులో 2.5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నామని సీఐ పేర్కొన్నారు. గంజాయిని పట్టుకోవడంలో ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి, కానిస్టేబుల్స్ దండి నరేశ్, జగన్, సత్యం, నాగరాజులు ఉన్నారన్నారు. ఎస్ఐ రమాకాంత్‌తో పాటు సిబ్బందిని అభినంది స్తున్నట్లు సీఐ కిరణ్‌కుమార్ తెలిపారు.

# రైతుల సమస్యలు తీర్చాలంటూ ధర్నా, రాస్తారోకో

కోరుట్ల, ప్రభాతవార్త



కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సమస్యలు సృష్టిస్తూ తరుగు పేర మోసానికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకొని, రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక అంబేడ్కర్ చౌరస్తా వద్ద రైతులు ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల రోజుల నుండి కేంద్రంలో వడ్లు తీసుకువచ్చామని ఇప్పటి వరకు వడ్లు కొనుగోలు చేయడం లేదన్నారు. ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి వడ్లు తడిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నామన్నారు. రానున్న ఖరీఫ్ సీజన్ కొరకు సిద్ధం కావాల్సిన రైతుల పనులు చేసుకోనీయమకుండా కొనుగోలు కేంద్రాల్లో పడిగాపులు కాసే విధంగా కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. విషయం తెలిసిన కోరుట్ల సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై సతీష్‌కుమార్‌లు రైతులకు నచ్చజెప్పినా తహశీల్దార్ వచ్చే వరకు రాస్తారోకో చేపట్టారు. సంఘటన స్థలానికి తహశీల్దార్ రాజేష్ చేరుకొని రైతుల సమస్యలను విని త్వరతగతిన కొనుగోలు పూర్తి చేసి రైతులకు నష్టం జరుగకుండా చూస్తామని హామి ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార ్యక్రమంలో రైతులు సుతారి శ్రీనివాస్, గోనెల విజయ్‌లతో పాటూ పలువురు రైతులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కౌన్సెల్ అత్యవర సమావేశం

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి మున్సి పల్ కార్యాలయంలో మున్సి పల్ చైర్ పర్స న్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి అధ్యక్షతన సోమవారం అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా పట్టణంలోని వివిధ వార్డుల్లో పారిశుద్ధ్యం మెరుగు పరిచేందుకు పట్టణ ప్రగతి నిధులు 16.30లక్షల రూపాయల నిధుల ద్వారా హిటాచి, చైన్ మిషన్, జెసిబిలను, బ్లేడ్ ట్రాక్టర్లు, ట్రాలీ ట్రాక్టర్లను ఎంగేజ్ చేసుకునేందుకు కౌన్సె ల్ ఆమోదం కోసం ప్రవేశ పెట్టగా గౌరవ కౌన్సె లర్లు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా మున్సి పల్ చైర్ పర్స న్ మాట్లాడుతూ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లో బప్రతీ ఒక్క కౌన్సె లర్ పాల్గొని పెద్దపల్లి పట్టణాన్ని స్వచ్ఛ పెద్దపల్లిగా తీర్చిదిద్దాలని అన్నారు. సమావేశంలో మున్సి పల్ వైస్ చైర్ పర్స న్ నజ్మీన్ సుల్తానా మోబిన్, కౌన్సె లర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సి పల్ కమీషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ శివ ప్రసాద్, మున్సి పల్ సిబ్బంది పాల్గొన్నారు.



# మత్స్య శాఖ సహకార సంఘం ఎన్నికలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలో మత్స్య శాఖ సహకార సంఘం ఎన్నికలు సోమవారం జరిగాయి. ఇందులో తొమ్మిది మంది డైరెక్టర్లను ఎన్నుకున్నారు. ఎడ్ల అంజయ్య, ఎడ్ల శ్రీనివాస్, గామ రాజు, పల్ల తిరుపతి, పల్ల శంకర్, పిట్టల బాబు, మటకం దేవయ్య, మోతే రాములు, రేగుల శంకర్‌లు డైరెక్టర్లుగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి వినోద్ కుమార్ తెలిపారు. మంగళవారం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎన్నికలు ఉంటాయని తెలిపారు. అనంతరం ఎన్నికల అధికారులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు మోతే బాబు, సంఘం సభ్యులున్నారు.

# ఫర్టిలైజర్స్ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని పలు ఫర్టిలైజర్స్, విత్తనాల దుకాణాల్లో కోరుట్ల సీఐ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర ్భంగా దుకాణాల్లోని విత్తనాల నాణ్యత ప్రమాణాలు, రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, మందులు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎస్సై సతీష్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# క్రీడాకారులకు దుస్తువుల పంపిణీ

కోరుట్ల, ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈ నెల 23నుండి 25వ తేదిల్లో జరుగబోయే సీయం పోటీలకు వెళ్లబోయే మండల ఖోఖో జట్టుకు ఎంపీపీ తోట నారాయణ క్రీడా దుస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు సిరిపురం సతీష్ స్పాన్సర్‌గా దుస్తువులు అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మీనారాయణ, గంగాధర్, కోరుట్ల ఖోఖో కార్యదర్శి నవీన్‌కుమార్, రిటైర్డ్ ఆర్మీ జవాన్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు రాజు, రవీందర్, మండల కోఆప్షన్ సభ్యులు ఖయ్యూం, బీఆర్ఎస్ యువజన కార్యదర్శి పుప్పాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సేవాదళ్ కార్యదర్శి శరత్‌చంద్ర రక్తదానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని సాధన ఆస్పత్రిలో చికిత్స పొందతున్న మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన గర్భిణీ స్త్రీ సల్ల నవతకు రక్తం ఓ-పాటిజివ్ అత్యవసరమైంది. ఈ విషయాన్ని రోగి బంధువులు సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజుకు సమాచారం అందజేయగా సేవాదళ్ కార్యదర్శి రాంబోల్ శరత్ రక్తదానం చేసి ఆదుకున్నాడరు. శరత్‌చంద్ర ఇప్పటి వరకు 11సార్లు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన శరత్‌చంద్రను రోగిబంధువులు, ఆస్పత్రి వైద్యులు, సేవాదళ్ అధ్యక్షుడు నాగరాజులు అభినందించారు.

# ముగిసిన నవగ్రహ సహిత ధ్వజ స్తంభ ప్రతిష్టాపన

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని సాయిరాంపుర కాలనీలో గల శివ పంచాయతన భక్త ఆంజనేయస్వామి ఆలయంలో నవగ్రహ సహిత ధ్వజస్తంభ ప్రతిష్ట నేటితో ముగిసింది. ఈ సందర్భంగా అర్చకులు బ్రహ్మన్నగారి శంకర్‌శర్మ వైధిక నిర్వాహణలో ఉదయం పుణ్యాహవచనం, స్థాపితా దేవతాపూజలు, హోమాలు నిర్వహించి, నవగ్రహ ధ్వజ స్తంభ నాగదేవతా వి గ్రహాలను ప్రతిష్టించారు. అనంతరం శాంతి కళ్యాణం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అర్చకులు భానుమూర్తి శర్మ, ఫణీంద్రశర్మ, సంపత్ కుమారాచార్య, అరుణ్‌శర్మ, సునీల్, ఆలయ కమిటీ సభ్యులు కంచ కుమారస్వామి, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, రాజు, విలాసాగర్, సత్యనారాయణ, శ్రీను, ప్రశాంత్, రవి, భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలపై కలెక్టర్‌కు వినతి

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ భూముల్లో ఇతర ప్రాంత వాసులకు, ధనికులకు, కుల సంఘాలకు ఎకరాల కొద్ది స్థలాలను ఇవ్వడం సరికాదని కోరుతూ కోరుట్ల డెవలప్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేరే ప్రాంతానికి చెందిన పాత్రికేయులకు కోరుట్లలో డబుల్‌బెడ్ రూం ఇండ్లు కట్టించడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. సర్వేనెంబర్ 923లోని ప్రభుత్వ భూమింలో గుడిసెలు వేసుకుంటే పోలీసులు, రెవెన్యూ అధికారులు వారిని ఇబ్బంది పెట్టారని, పాలకులు మాత్రం స్థానికేతరులకు ఇండ్లు కట్టించి ఇవ్వాలని చూస్తున్నారన్నారు. ఈ సమస్యలతో పాటూ మరిన్ని సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో సంబంధిత అధికారులతో నివేదిక తెప్పించుకొనిచర్యలు తీసుకుంటామని హామి ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోరం ప్రతినిధులు చెన్న విశ్వనాథం, పేట భాస్కర్, రాసకొండ పెద్దదేవయ్య, ఎగ్యారపు మురళి, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఏండ్లు గడుస్తున్నా బృహత్ పల్లె ప్రకృతి వనం జాడెక్కడ...

## ...వార్త ఎఫెక్ట్

### ....స్పందించిన అధికారులు

### .... మళ్లీ వివాదాలలో పల్లె ప్రకృతి భూమి



చింతపల్లి, 22మే ,ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ఆహ్లాదంకోసం ప్రతి గ్రామానికి పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేయిస్తుంది.పల్లె ప్రజలకు అందుబాటులో ఉండి ఆహ్లాద భరితమైన వాతావరణాన్ని అందించేందుకు ఏర్పాటు చేయాల్సిన పల్లె ప్రకృతి వనాలు అధికారుల నిర్లక్ష్యంతో ఏండ్లు గడుస్తున్నా అభివృద్ధికి నోచుకోలేదు. చింతపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేయాల్సిన బృహత్ పల్లె ప్రకృతి వనం జాడకైనా కానరావడంలేదని ఏండ్లు గడుస్తున్నా ఇట్టి విసయంపై అధికారులు నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనబడుతోందని చింతపల్లి గ్రామంలో 155 సర్వే నెంబర్‌లో అప్పటి జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ 5ఎకరాల భూమిని మండల కేంద్రంలో బృహత్ పల్లె ప్రకృతి వనానికి కేటాయించినప్పటికీ కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించని చందంగా గ్రామ పంచాయితీ అధికారులు , మండల రెవెన్యూ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడంతో ఇట్టి భూమి బృహత్ పల్లె ప్రకృతి వనం ఏర్పాటుకు నోచుకోకుండా పోతుందని ఈ నెల 19వ తారీఖున వెలువడిన ఏండ్లు గడుస్తున్నా బృహత్ పల్లె ప్రకృతి వనం జాడెక్కడ..... అనే శీఇర్షకకు స్పందిం చిన అధికారులు సోమవారం రెవెన్యూ, పోలీస్ అధికారులతో కలిసి స్థల పరిశీలనకు వెళ్లగా ,అట్టి భూమిలో గత 20 సంవత్సరాలుగా సేద్యం చేస్తున్నామని , ఇతరుల వద్ద భూమి కొనుగోలు చేశామని కొందరు రైతులు వాగ్వాదానికి దిగడంతో చేసేదిమిలేక అధికారుల వెనుతిరిగారు. రైతులకు ఇట్టి భూమి గట్టుపతి వెంకటేశ్వర స్వామి దేవాలయానికి చెందిన భూమి అని మీరు కొనుగోలు చేసింది ఇది కాదు అని ఈ సర్వేనెంబర్ కాదని, రైతులకు నచ్చచెప్పడంలో అధికారులు విఫలం అయ్యారనే చెప్పాలి.రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో చింతపల్లి మండల కేంద్రంలో బృహత్ పల్లె ప్రకృతి వనం ఇప్పటికి చిన్న చిన్న విభేదాలతో ఏండ్లు గడుస్తున్నా నిర్మాణం జరగకపోవడంతో ఇంకా ఎప్పటికి పూరినత చేస్తారో తెలియక ప్రజలు సతమతమవుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు చొరవ తీసుకుని బృహత్ పల్లె ప్రకృతి వనం నిర్మాణం చేపట్టాలని చింతపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

మఠంపల్లి మే 22 ప్రభాతవార్త



పేద ప్రజలకోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్య క్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్‌పిటిసి జగన్‌నాయక్, ఎంపిడివో జానకిరాములు అన్నారు. మంగళవారం మండలంలోని అల్లీపురం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమ ంత్రి కె సిఆర్ బడుగు, బలహీనవర్గాల అభు య్నతి కోసం ఎన్నో కార య్రక్రమాలు చేపట్టడం జరిగిందని, కార్పోరేట్ ఆస్పత్రుల్లో కంటి లోపాలను చూపించుకునేందుకు స్థోమత లేని పేద ప్రజలకోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో కంటి వెలుగు శిబిరాలను ఏరా ్పటు చేసి డాక్టర్లచే పేదలకు కంటి పరీక్షలు నిర్వహించి లోపాలు ఉన్నవారికి కంటి అద్దాలు ఇవ్వడం జరుగుతుందని అన్నా రు. ఈ కార్యక్రమంలో ఎంపివో ఆంజనేయులు, వైద్యసిబ ్బంది, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శంభో యోగక్రియ వలన ఆరోగ్యం, ఆనందం లభిస్తుంది

మేళ్ళచెరువు మే 22 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభు లింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం జరిగిన శంభోయోగ క్రియసత్సంగవేదిక ప్రారంభసభలో కొంకపాక వెంకటేశ్వరశర్మ, రాధాకృష్ణమూర్తిశర్మలు మాట్లాడుతూ శం భో యోగక్రియ వలన శరీరం ఆరోగ్య అనుభూతిని పొందు తుందని, మనసు సుఖానుభూతికి లోనవు తుందని, ప్రాణం దివ్య ఆనందమును చెందు తుందని, ప్రాణశుద్ధి అయితే మనసు శుద్ధి జరుగుతుందని, మనసుశుద్ధికావడం వలన శరీరం రోగములనుండి విముక్తి చెందుతుందని వివరించారు. ప్రాణాన్ని శుద్ధి చేసుకోవడానికి రూపొందించిన ప్రక్రియను శంభోక్రియ అని శరీర స్థాయిలో, మానసిక స్థాయిలో, ప్రాణస్థాయిలో చెడు కర్మల తీవ్రతను తగ్గిస్తుందని అన్నారు. శ్రీజితో శంభోక్రియ ప్రాణశుద్ధి చేసే మహా యోగాచారమని, శరీరం తేలికగా ఉంటే ఆరోగ్యం, మనసు తే లిగ్గా ఉంటే సంతోషం, ప్రాణం తేలిగ్గా ఉంటే మోక్షం లభిస్తుందన్నారు. శరీరం తేలికగా ఉండాలి అంటే ధాత్రు శు ద్ధి అవ్వాలని, మనసు తేలికగా ఉండాలి అంటే చిత్తంశుద్ధి కావాలని, ప్రాణం తేలికగా ఉంటే ప్రాణశుద్ధి జరగాలని అన్నారు. శరీరానికి సరికాని ఆహారం ఇవ్వటం వలన, వ్యాయామం లేకపోవుట వలన శరీరంలో మలినములు పో గవుతాయన్నారు. శంభోక్రియ చేయడం వలన పాపం నశిస్తుందని, పాపం నశిస్తే రోగం నశిస్తుందని, రోగం నశిస్తే పరమ సుఖం లభిస్తుందని, పరమసుఖం మోక్షాన్ని ప్రసాదిస్తుందని అన్నారు. శరీరమును వా య్యామం, మనసు కు ధా ్యనం, ప్రాణానికి శంభోయోగం అవసరమని, ప్రాణప్రకంపన తరగటమే రోగ ం, ప్రాణ ప్రకంపన పెరగటమే భోగం, లయమగుటయో యోగం అని తెలిపారు. శరీరమునకు అన్నం ఆహారం, ప్రాణానికి శంభో ప్రకంపన ఆ హారం, శరీరం శాంతిస్తే ఆరోగ్యం, మనసు శాంతిస్తే సంతోషం,ప్రాణం శాంతిస్తే దివ్యత్వం లభిస్తుందని అన్నారు. శంభోక్రియ చేయడం పుణ్యప్రదమని, చేయించడం మహా పుణ్యప్రదమని అన్నారు. ఈ కార య్రక్రమాలలో సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, చైర ్మన్ వ్రా వెంకటరెడ్డి, కార య్నిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివ విష్ణు వర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, శంభోక్రియ నిరా ్వహకులు, ప్రజా ప్ర తినిధులు, ఆలయ కమిటీల సభ ్యలు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన జి.దేశ్య

అడవిదేవులపల్లి మే 22 ప్రభాతవార్త

అడవిదేవులపల్లి మండల నూతన తహసిల్దార్‌గా గుగులోతు దేశ్య సోమవారం తహసిల్దార్ కార్యలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. కట్టంగూరు తహసిల్దార్‌గా పని చేసిన ఆయన బదిలీపై నల్లగొండ జిల్లా అడవిదేవులపల్లి మండల తహసిల్దార్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా తహసిల్దార్ దేశ్య మాట్లాడుతూ మండల ప్రజలు రెవిన్యూ అవసరాలకు అనుగుణంగా ప్రభుత ్వ నిబంధనలు అనుసరించి వారి సమస ్యలను సత్వరమే పరిష్క రిస్తామని అన్నారు. ప్రజలు తమ సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా తమ వద్దకు వచ్చినట్లయితే సమస్యను సాను కూలంగా పరిష్కరిస్తామని హామీ ఇచా ్చరు. ఈ సందర్భంగా నూతన తహసిల్దార్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన దేశ్యకు కార్యాలయ సిబ్బంది, నాయబ్ తహసిల్దార్ రఘు, సీనియర్ అసిస్టెంట్ కోటేశ్వరి, ఆర్ఐ రామకృష్ణ, సర్వే యర్ లక్ష్మణ్, వీఆర్‌ఏలు ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## భాగ్యరెడ్డివర్మ ఆశయసాధనలో యువత ముందుండాలి

త్రిపురారం,22మే,ప్రభాతవార్త:



అక్షరదాన సంఘసంస్కర్త విద్యావ్యవస్థ రూపకల్పలో ప్రముఖ పాత్ర పోషించి మాతృభాష సంస్కృతులు అక్షర జ్యోతిని వెలిగించిన ప్రముఖ సంఘసంస్కర్త భాగ్యరెడ్డి వర్మ ఆశయసాధనలో యువత ముందుండాలని ఎంపిపి అనుముల పాండమ్మ అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో భాగ్యరెడ్డివర్మ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 1888లో బ్రిటిష్ కాలంలో అంటరానితనం,అస్పృశ్యతను నివారించాలని తన సొంత ఖర్చులతో హైద్రాబాద్‌లో 26 పాఠశాలలు నిర్మించి మాతృభాష అభివృద్ధికోసం కృషి చేసిన గొప్ప విద్యావేత్త అని అన్నారు. దేశ ధళిత ప్రతినిధిగా డాక్టర్ బిఆర్‌అంబేద్కర్‌ను భావించి పలు రౌండ్ టేబుల్ సమావేశాలలో ఆయనకు ప్రతిజ్ఞ కల్పించి మన వాణిని అంబేద్కర్ ద్వారా వినిపించిన మహనీయుడు అని, ఆయన స్మృత్యర్థం రాష్ట్రంలో పలుచోట్ల ఆయన విగ్రహాలను ప్రతిష్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో అలివేలుమంగమ్మ, ఎంపివో ధూపాటి భిక్షంరాజు, సీనియర్ అసిస్టెంట్ తాటి శ్రీనివాస్, టైపిస్ట్ అరిణా, పంచాయితి కార్యదర్శులు మాతంగి ప్రసాద్, మదన్‌మోహన్, జ్యోతి ,సతీష్‌రెడ్డి, రాధిక, మమత, పరంధాములు, ఆదాసి శ్రీనివాస్, అనూష, వసుంధర,భిక్షం నాయక్,అశోక్, సిబ్బంది కలకొండ శివ, మంజుల,తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

### - ఎస్ఐ హరిబాబు



అడవిదేవులపల్లి మే 22 ప్రభాతవార్త

మండలపరిధిలోని విత్తనాల విక్రయదారులు రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని, కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని అడవిదేవులపల్లి ఎస్ఐ హరిబాబు హెచ్చరించారు. నల్లగొండ జిల్లా ఎస్‌పి ఆదేశానుసారం వ్యవసాయాధికారులతో కలిసి ఆయన సోమవారం మండలకేంద్రంలోని పలు ఫర్టిలైజర్ షాపులను తనిఖీలు నిర్వహించారు. ఫర్టిలైజర్ షాప్‌లో ఉన్న రికార్డులను, స్టాక్ పాయింట్ వివరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ హరిబాబు మాట్లాడుతూ సీడ్ లైసెన్స్ కలిగిన డీలర్లందరు నాణ్యమైన విత్తనాలు అమ్మాలని, నకిలీ విత్తనాలు ఎవరైనా అమ్మితే విత్తనచట్టం అనుసరించి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతు లు లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేయాలని అన్నారు. నకిలీ విత్తనాల సరఫరా, నాసి రకం ఎరువుల కొనుగోళ్లు, విక్రయాలపై కఠినంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. రైతులు నష్టపోకుండా వ్యవసాయాధికారులు ధృవీకరించిన విత్త నాలు కొనాలని, వ్యాపారస్తుల నుండి తీసుకున్న బిల్లులు జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. రైతులు కూడా తక్కువ రేటుకు వస్తున్నాయని గుర్తు తెలియని వ్యక్తులనుండి ఎటువంటి విత్తనాలు కొనవద్దని సూచించారు. ఎవరైనా కల్తీ విత్తనాలు విక్రయించి నట్లు తమ దృష్టికి వస్తే వారిపై కఠిన చర్యలు తీసుకొని పిడి యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. రైతులు తప్పవనిసరిగా లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేయాలని, సరైన టాకింగ్ లేబుల్ లేకుండా లూజ్‌గా ఉండేవాటిని కొనుగోలు చేయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి బి.అర్చన, ఏఈవోలు ఆవుల నరేష్, కె.మహేష్‌నాయక్, డీలర్లు కృ ష్ణ, కోటి, వెంకట నారాయణ, బాలకోటి, పేర్ల లింగయ్య, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువత కాంగ్రెస్ అన్‌లైన్ క్విజ్‌లో పాల్గొనాలి: అరీఫ్

మిర్యాలగూడ రూరల్, మే 22 ప్రభాతవార్త

రాజీవ్‌గాంధీ యూత్ అన్‌లైన్ క్విజ్ గోడపత్రికలను ఎన్‌ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అరీఫ్ అధ్వర్యంలో సోమవారం అవిష్కరించారు. ఈ సందర్భంగా అరీఫ్ మాట్లాడుతూ టిపిసిసి ప్రధానకార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి అదేశాల మేరకు హైద్రాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా రాజీవ్‌గాంధీ అన్‌లైన్ క్విజ్ పోటీలను రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 2న నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. క్విజ్‌లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయలని కోరారు. పోటీలో పాల్గొనాలనుకొనే వారు సెల్: 7661899899కు మిస్‌కాల్ ఇచ్చి నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. గెలుపొందిన వారికి ల్యాప్‌టాప్, స్మార్ట్‌ఫోన్, టాబ్లెట్‌లు బహుకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలోన ఇంద్ర, నవీన్, సురేష్, సోహల్, ఇమ్రాన్, అజయ్, కిరణ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

# ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలి

### రాజకీయాల కతీతంగా మాదిగలలో ఐక్యత పెరగాలి
### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు పార్లమెంట్ ద్వారా చట్టభద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ డిమాండ్ చేశారు.జగిత్యాల జిల్లా ఎమ్మార్పీఎస్, ఎమ్ఎస్‌పి ముఖ్య కార్యకర్తల సమావేశం సురుగు శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం 29 ఏండ్లుగా రాజీలేని పోరాటం చేస్తున్న పాలకులు ద్రోహపు బుద్ధితో వ్యవహరిస్తున్నారు.మాటల్లో మద్దతు తెలుపుతూ ఆచరణలో మోసం చేస్తున్నారు.ఈ నీచ రాజకీయాలకు చరమగీతం పాడేలా మాదిగ బిడ్డలు



చైతన్యం కావాలని అన్నారు.రాజకీయ పార్టీలు మాదిగల పట్ల నిజాయితీ,చిత్తశుద్ధితో వ్యవహరించకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.ఎస్సీ వర్గీకరణ సాధించుకో వాల్సిన తరుణం ఆసన్నమైందని అందు కోసం ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఉద్య మాన్ని బలోపేతం చేయాలని కోరారు. హైదరా బాద్ కేంద్రంగా లక్షలాది మందితో ప్రద ర్శన చేసి మాదిగల సత్తాను చాటి చెప్ప డానికి సిద్ధం కావాలని అన్నారు.టార్గెట్ 50 డేస్ కార్యాచరణలో ముం దుకు సాగాలని అన్నారు. ఈకార్యక్రమంలో మహా జన సోషలిస్టు పార్టీ జిల్లా కన్వీనర్ దుమాల గంగారాం, కో కన్వీనర్ బెజ్జంకి సతీష్,ముల్కల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బల వంతుల సురేష్, సీనియర్ నాయ కులు మాట్ల భుచ్చన్న, బాలరాజు, బాపు రపు నర్స య్య, ధర్మపురి నియో జకవర్గ ఇంచార్జీ సతీష్, మహేంధర్, మెట్‌పల్లి డివిజన్ దయ్యాల హన్మంతు, మోతె సుధాకర్, జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జీ బోనగిరి కిషన్ వివిధ మండల ఇంచార్జీలు తడగొండ విజయ్,నలువాల వినోద్,చిర్ర లక్ష్మన్, బిరుదుల శ్రీను,ప్రణీత్ బిరుదుల గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు రైతులకు అమ్మితే చట్టరీత్యా చర్యలు, పిడి యాక్ట్ నమోదు

### గొల్లపల్లిలో ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారిని కరుణ,ఎస్సై దత్తాద్రి



గొల్లపల్లి,ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని వివిధ ఫర్టిలైజర్ షాపులను మండల వ్యవసాయ అధి కారిని కరుణ,ఎస్సై ధత్తాద్రి సోమవారం తని ఖీలు నిర్వ హించారు. ఈ సందర్బంగా వ్యవసాయ అధికారిని కరుణ,ఎస్సై దత్తాద్రి మాట్లాడుతూ నకిలీ విత్తనాలు,కల్తీ మందులు,డేట్ అయిపోయిన విత్తనాలు,మందులు రైతులకు అమ్మి రైతులను మోసం చేస్తే ఫర్టిలైజర్ షాపుల యజమానులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా పిడి యాక్టు నమోదు చేస్తామని ఫర్టిలైజర్ యజమానులను హెచ్చరించారు.మండలంలో ఎవరైనా నకిలీ విత్తనాలు గాని కల్తీ మందులు గాని అమ్మినచో సమాచారం ఇవ్వాలని అలా సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని వారు అన్నారు.

## గోసంగి కాలనీ రోడ్డు సమస్యను పరిష్కారించాలి

మల్లాపూర్ - ప్రభాతవార్త : మల్లాపూర్ మండలంలోని సిరిపూర్ గ్రామంలో గోసంగి కాలనీ రోడ్డు సమస్యను పరిష్కారించాలని బహుజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు లింగంపల్లి నరేష్, తెలంగాణ గౌడ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోగేటి శరత్‌గౌడ్, బహుజన సమాజ్ పార్టీ మండలాధ్యక్షుడు బోడ ప్రశాంత్‌లు ప్రభుత్వంను డిమాండ్ చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ గోసంగి కాలనీలో 50పైగా కుటుంబాలు నివసిస్తున్నాయని ఇట్టి కాలనీలోని రోడ్డును కొందరు కబ్జా చేశారాని గత నాలుగు సం.లుగా రోడ్డు సమస్య గురించి కాలనీ వాసులు పోరాటం చేస్తున్నారాని బాధితులకు అన్ని అంబేద్కర్ సంఘాలు, ప్రజా సంఘాలు మద్దతుగా నిలబడాలని కోరారు. ఇట్టి సమస్యను వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో అన్ని సంఘాలను రాజకీయ నాయకులను కలుపుకుని రాబోయే కాలంలో గోసంగి కాలనీ రోడ్డు కోసం ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోసంగి కుల సంఘ నాయకులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం ద్వారా చెరువు పూడిక పనులు ప్రారంభం

కొడిమ్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని కొండాపూర్ గ్రామంలో చెరువు పూడికను ఉపాధి హామీ పథకం ద్వారా సోమవారం రోజున సర్పంచ్ పలుగు పట్టి తవ్వి,ఉప సర్పంచ్ పారపట్టి ఎత్తి పనులు ప్రారంభి ంచారు.చెరువు మట్టిలో ఉండే సూక్ష్మ జీవులు ఇతర పోషకాలు మొక్కలకు అందు తాయని పొలాలు సారవంత మౌతాయని, మూడేళ్ల కోసారైనా పొలాల్లో చెరువు మట్టిని నింపుకోవడం చాలా మంచిదని రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సామంతుల ప్రభాకర్,ఉప సర్పంచ్ కోలాపూరం రమేష్‌లు అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,సంపంగి లక్ష్మి,పాక్స్ డైరెక్టర్ కనకట్ల రవి,రైతుబంధు సమితి అధ్యక్షుడు చెల్ల శ్రీనివాస్,కార్యదర్శి మమత,బొడ్డు ప్రవీణ్,కారోబార్ సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

## సురంపేట,కొండాపూర్ గ్రామాల్లో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు

కొడిమ్యాల,ప్రభాతవార్త :



సుర ంపేట, కొండా పూర్ గ్రామాల్లో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు ను సోమవారం ఏర్పాటు చేశారు.ఈ సంద ర్భంగా వ్యవసాయ అధికారి పి.జ్యోతి ఆయిల్ ఫామ్ సాగు వివరాలు ప్రయోజనాలు గురించి రైతులకు వివరించడం జరిగింది.ఒక ఎకరానికి 57 మొక్కలు నాట వలసి ఉంటుందని,ఆసక్తి కలిగిన రైతులు ఒక మొక్కకి 20 రూపాయల చొప్పున నాన్ సబ్సి డీ చెల్లించి డిహెచ్ఎస్వో జగిత్యాల పేరున డిడి తీసి దానితో పాటు జిరాక్స్,బ్యాంక్ అకౌంట్ జిరాక్స్,పాస్ పోర్ట్ సైజ్ ఫోటోస్,అలాగే 1-బి లేటెస్ట్ జిరాక్స్ కాపీని వ్యవసాయ విస్తరణాధికారి అందించాల్సి ందిగా కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి అధికారి పి.జ్యోతి కొండాపూర్ సర్పంచ్ సామంతుల ప్రభాకర్ సురంపేట్ ఉప సర్పంచ్ నరసయ్య,రమేష్ రైతు బంధు కో ఆర్టినేటర్ మామిడిల మల్లారెడ్డి,చల్ల శ్రీనివాస్,ఏఈవోలు గ్రీష్మ,శ్రీలత మంజుల రైతులు గుగులోతు వినోద్ రమేష్,రైతులు పాల్గొన్నారు.

## ముత్యంపేట షుగర్‌ఫ్యాక్టరీని ప్రభుత్వం వెంటనే తెరిపించాలి

### -రైతులను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
### -పాదయాత్ర చేపట్టిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి
### -సిఎం, ఎంపి, ఎమ్మెల్యేల దిష్టిబొమ్మలు దహనం

మల్లాపూర్ - ప్రభాతవార్త : మల్లాపూర్ మండలం ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ మూసివేసి నేటికి ఎనిమిది సం.లు గడిచిందని దీనికి నిరసనగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు రైతుల పక్షాన నిలబడి ఫ్యాక్టరీ వెంటనే తెరిపించాలని ముత్యంపేట పెద్దమ్మ ఆలయం నుండి ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ వరకు పెద్ద ఎత్తున రైతులు, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సోమవారం పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ గేటుముందర చేపట్టిన నిరసన కార్యక్రమంలో జువ్వాడి మాట్లాడుతూ బంగారు తెలంగాణ అంటే వ్యవసాయాధారిత పరిశ్రమైన షుగర్ ఫ్యాక్టరీని మూసి వేయడమా..? అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ ఆధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతులను అన్ని రకాలుగా ఇబ్బంది పెడుతుందని నడుస్తున్న షుగర్ ఫ్యాక్టరీని మూసివేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని తెలిపారు. గత ఎన్నికల సమయంలో కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ముత్యంపేట షుగర్



ఫ్యాక్టరీని ఖచ్చితంగా తెరిపిస్తానని హామీ ఇచ్చి ఒట్లు దండుకుని హామీని నెరవేర్చకుండా ఫ్యాక్టరీ పున:ప్రారంభంకు చర్యలు తీసుకొని ఘనత ఎమ్మెల్యేకే దక్కుతుందన్నారు. షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ చేసేందుకు సిఎం కెసిఆర్ దృష్టికి ఎమ్మెల్యే ఏ రోజు తీసుకపోలేదని, గెలిచిన తర్వాత షుగర్ ఫ్యాక్టరీ గురించి ఎమ్మెల్యే ఒక్క మాట కూడ ఎక్కడ మాట్లాడలేదని మండి పడ్డారు. ఇప్పటికి కూడ చెరుకు రైతులు, షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల బాగు కోసం ఇసుమంతైన కృషి చేసిన దాఖలలు ఎమ్మెల్యేవి లేవని తెలిపారు. గతంలో ఇక్కడి నుండి ఎంపిగా ప్రాతినిధ్యం వహించిన కల్వకుంట్ల కవిత కూడా షుగర్ ఫ్యాక్టరీని 100రోజుల్లో తెరిపిస్తానని మాట ఇచ్చి నెరవేర్చకుంటే ఈ ప్రాంత రైతులు 2018 ఎన్నికల్లో కవితకు తగిన బుద్ధి చెప్పారాని గుర్తుకు చేశారు. గత ఎన్నికల సమయంలో ప్రస్తుత నిజామాబాద్ ఎంపి అర్వింద్ షుగర్ ఫ్యాక్టరీని కొనుగోలు చేసి నడిపిస్తానని బాండ్ పేపర్‌పై రాసి ఇచ్చి కళ్ళబొల్లి మాటలు చెప్పి రైతులను మోసం చేసి గెలిచారాని రైతుల భయంతో అదనపు భద్రత లేకుండా వీధుల్లో గాని సొంత పార్లమెంట్ నియోజకవర్గంలో కూడా తిరిగే పరిస్థితి ఎంపి అర్వింద్‌కు లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెరుకు రైతుల, ఫ్యాక్టరీ కార్మికుల ఉసురు తగులుతుందని మండిపడ్డారు. రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ పార్టీ ఆధికారంలోకి వస్తే షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని తెలిపిన విషయాన్ని, హథ్ సే హథ్ జోడో యాత్రలో భాగంగా కోరుట్ల నియోజకవార్గానికి వచ్చిన కాంగ్రెస్ ఎంపి రేవంత్‌రెడ్డి ఆధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు నెలలోపు షుగర్ ఫ్యాక్టరీని పున:ప్రారంభం చేస్తానని చెప్పిన హామీలను మరోసారి గుర్తుకు చేశారు. ఇప్పటి నుండి ప్రతి నెల 22న ఆక్టోబర్ వరకు ఒక్కొక్క గ్రామం నుండి షుగర్ ఫ్యాక్టరీవరకు పాదయాత్ర రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా పోరాటం చేస్తామని తెలిపారు. రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తునందుకు నిరసనగా యూత్ కాంగ్రెస్ శ్రేణులు సిఎం కెసిఆర్, నిజామాబాద్ ఎంపి అర్వింద్, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుల దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పుంద్ర శ్రీనివాస్‌రెడ్డి, చెరుకు ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షుఉడ మామిడి నారాయణరెడ్డి, కాంగ్రెస్ నాయకులు అందె మారుతి, చింతలపల్లి రాజేశ్వర్‌రెడ్డి, వాకిటి వెంకట్‌రెడ్డి, కంది బుచ్చిరెడ్డి, జలందధర్‌రెడ్డి, కొమ్ముల రాజరెడ్డి, దువ్వయ నర్స య్యా, భూమరెడ్డి, తేలు సాయి, ఏలేటి మహిపాల్‌రెడ్డి, కాంతాం రాజం, కొమొరెడ్డి లింగారెడ్డి, బెజ్జారపు శ్రీనివాస్, గోరుమంతుల ప్రవీణ్, ఇల్లెందుల రాజు నరేష్, నాగార్జునరెడ్డి, రాజేష్, శేఖర్, తదితరలు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# వరి కొనుగోలు కేంద్రాల్లో రైస్ మిల్లర్ల దోపిడి అరికట్టాలి

**-కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా వ్యాప్తంగా వరిధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేస్తూ రైతులు జిల్లా బంద్‌కు పిలుపు నివ్వడంతో రైతుల బంద్‌కు సంఘీ భావంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు, కాంగ్రెస్ నాయకులు మద్దతుగా పట్టణంలోని ప్రధాన రహదారిపై శాస్త్రి విగ్రహం వద్ద సోమవారం రైతులతో కలిసి ధర్నాలో నిర్వహించారు. అనంతరం ఆర్డీఒ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈమేరకు జువ్వాడి మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాల్లో ఒక్కొక్క బ్యాగు 43కిలోల చొప్పున తూకం వేస్తున్నారని రైస్ మిల్లర్లు తాలు తప్ప పేరుతో కూడా కిలోల కొద్ది కట్ చేసి దించు కుంటు న్నారని ఇలా ఎన్నో విధాలుగా రైతులపై జరుగుతున్న ఇట్టి దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి నాయకులు కొమొరెడ్డి లింగారెడ్డి, మామిడి నారాయణరెడ్డి, కంది బుచ్చిరెడ్డి, కొత్తపల్లి రాజరెడ్డి, చింతలపల్లి రాజేశ్వర్‌రెడ్డి, ఏలేటి నరేంధర్‌రెడ్డి, తుమ్మల లింగారెడ్డి, అంది మారుతి, కొత్తపల్లి రాజేంధర్, ఇల్లెందుల రాజు, మహిపాల్‌రెడ్డి, జెట్టి లక్ష్మణ్, ప్రశాంత్, మహ్మద్ నసీర్‌లు పాల్గొన్నారు.



## నేటితో ముగియనున్న పారిశుద్ధ్య స్పెషల్ డ్రైవ్

పాలకుర్తి, ప్రభాతవార్త.



పారిశుద్ధ్యంపై మండలంలో కొనసాగుతున్న స్పెషల్ డ్రైవ్ మంగళవారంతో ముగియనుంది. ఈ నెల 17న ప్రారంభమైన ఈ స్పెషల్ డ్రైవ్ మండలంలో జోరుగా కొనసాగుతుంది. అన్ని గ్రామాలలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు కార్యక్రమాన్ని చేపట్టి పారిశుద్ధ్యంపై ప్రత్యేక కార్యచరణతో ముందుకు సాగుతున్నారు. డ్రైనేజీల్లోని పూడిక తీయడంతోపాటు రోడ్లను ప్రభుత్వ సంస్థల్లో క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టారు. రోడ్ల మీద పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తొలగిస్తున్నారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న జంగల్ కటింగ్‌ను తొలగిస్తున్నారు. బ్లీచింగ్ పౌడర్‌ను డ్రైనేజీల్లో చల్లుతున్నారు. ఎంపిడిఒ లలిత, ఎంపీవో షబ్బీర్ పాషా కార్యక్రమంలో ప్రతీ రోజూ చురుగ్గా పాల్గొంటున్నారు. మంగళవారం ముంజంపల్లి, మారేడుపల్లి, ఉండేడ గ్రామాల్లో జరిగే కార్యక్రమాలతో ఈ స్పెషల్ డ్రైవ్‌కు ముగింపు పలుకనున్నారు.

## 11వ వేజ్‌బోర్డులో మెరుగైన వేతన, అలవెన్స్ ఒప్పందాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఈ నెల 19, 20వ తేదీల్లో కోల్‌కత్తాలో జరిగిన జెబిసిసిఐ 11వ వేజ్‌బోర్డులో మెరుగైన వేతన, అలవెన్స్ ఒప్పందాలు కుదిరాయని, ఇది చారిత్రాత్మకమైన ఒప్పందమని బిఎంఎస్ బొగ్గు పరిశ్రమల ఇన్‌ఛార్జి, జెబిసిసిఐ సభ్యులు కొత్తకాపు లక్ష్మారెడ్డి అన్నట్లు సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ కేంద్ర ఉపాధ్యక్షులు వై.సారంగపాణి ఒక ప్రకటనలో తెలిపారు. దన్‌బాద్ బిసిసిఎల్ కార్యాలయంలో దేశ వ్యాప్తంగా ఉన్న బొగ్గు పరిశ్రమలకు సంబంధించి బిఎంఎస్ ప్రతినిధుల సమావేశం సోమవారం జరిగిందిన, ఈ సమావేశంలో సింగరేణి నుంచి సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి టి.పవన్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం రమేష్ పాల్గొన్నట్లు తెలిపారు. ఈ ఒప్పందాలతో బొగ్గు పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులందరికీ బలమైన ఆర్థి క ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు జూన్ మాసం నెల వేతనంతో జూలై 3న వేతనం తీసుకుంటామని, త్వరలో ఏరియర్స్ బకాయిలు అందించే విధంగా కృషి చేస్తామని అన్నట్లుగా పేర్కొన్నారు.

## ఖాళీ ప్రదేశాలలో, మురికి కాలువల్లో చెత్తను పారవేయరాదు

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని 14వ వార్డులో తడి, పొడి చెత్తపై, పరిసరాల పరిశుభ్రత గురించి ఇంచార్జి సానిటరి ఇన్స్‌పెక్టర్ గుర్రం రత్నాకర్ సోమవారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఇంటి వద్దనే చెత్తను వేర్వేరు చేసి ఆయా వార్డులకు వచ్చే మున్సిపల్ ఆటోలకు అందించాలన్నారు. రోడ్లపై, డ్రైనేజిలలో చెత్తను పారవేయవద్దని, ఇంటి పక్కన గల ఖాళీ స్థలాలో కూడా చెత్తను పారవేయవద్దని ఆ చెత్త వల్ల దోమలు తయారై ప్రజలకు అనారోగ్యంకు గురి అవుతారాని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా మార్చుదామని ఇందుకు ప్రజలందరూ సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మర్రిపోచయ్య, ఆర్‌పి ఉమా, ముజీబ్, వార్డు ఆఫీసర్, రాజేంధర్, సిఒ గంగారాణి, ఆర్పిలు, ప్రజలు పాల్గొన్నారు.

## కొత్త ఒరవడికి యూనియన్ నాంది

**- కార్మిక కుటుంబాల్లో సంతోషం**

పాలకుర్తి, ప్రభాతవార్త.



కేశోరాం గుర్తింపు కార్మిక సంఘంగా రెండవ సారి గెలిచిన తరువాత కొత్త ఒరవడికి నాంది పలికింది. దీంతో కార్మిక కుటుంబాల్లో సంతోషం వ్యక్తమవుతుంది. గతంలో ఎప్పుడూ కూడా ఇలాంటి కార్యక్రమాన్ని ఏ యూనియన్ కూడా చేపట్టలేదు. కానీ బయ్యపు మనోహర్ రెడ్డి, దాడి మహేష్ అధ్యక్ష కార్యదర్శులుగా గెలిచిన తరువాత కార్మికుల పెళ్లి రోజు వేడుకలకు శ్రీకారం చుట్టారు. ఇటీవల గెలిచినప్పటి నుంచి తమ యూనియన్ నాయకుల పెళ్లి రోజు వార్షికోత్సవ వేడుకలే కాకుండా కార్మికుల పెళ్లి రోజు వార్షికోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నారు. ప్రతీ కార్మికుని ఇంటికి వెళ్లి పెళ్లి రోజు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడంతోపాటు కేక్ కట్ చేసి, స్వీట్లు తినిపించి భార్యభర్తలిద్దరిని శాలువాతో సత్కరిస్తున్నారు. ఈ కార్యక్రమం మొదట్లో కొంత భిన్నంగా కనిపించినప్పటికీ ప్రస్తుతం కార్మికుల కుటుంబాల్లో యూనియన్ పట్ల కృతజ్ఞత భావం వ్యక్తమవుతుంది. యూనియన్ కార్యవర్గంలో ఉన్న నాయకులందరూ పెళ్లి రోజు వార్షికోత్సవాన్ని జరుపుకొనే సదరు కార్మికుల ఇంటికి వెళ్లి దగ్గరుండి ఈ వేడుకను జరిపించడం పట్ల సంతోషం వ్యక్తమవుతుంది.

## నకిలి విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండలం లోని అన్ని గ్రామాల్లో ఫర్టిలైజర్ షాపుల్లో నకిలి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఇబ్రహీంపట్నం వ్యవసాయాధికారి దీపిక తెలిపారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయశాఖ, పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మండలంలోని పలు విత్తన విక్రయ దుకాణాలలో ఆకస్మికంగా సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏఒ మాట్లాడుతూ దుకాణపు నిర్వహకులు ప్రతిరోజు స్టాకు వివరాలు, విత్తన ధరలు స్టాక్ బోర్డుపై నమోదు చేస్తూ బిల్ బుక్స్, స్టాక్ రిజిష్టర్లు రాయాలని సూచించారు. నకిలి విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలు, పురుగుల మందులు అమ్మినచో చట్టపరంగా చర్యలు తీసుకొబడునని, నకిలి విత్తనాలు అమ్మితే పిడి యాక్ట్‌ను నమోదు చేయనున్నట్లు హెచ్చరించారు. రైతులు కూడా విత్తనాలు కొనే సమయంలో తప్పకుండా రశీదు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండలం ఎస్సై, ఏఈఒ నరేష్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్‌బాబుకు అపూర్వ స్వాగతం

పాలకుర్తి, ప్రభాతవార్త.



మంథని శాసన సభ్యుడు, ఎఐసిసి కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ కర్ణాటక రాష్ట్రంలో జరిగిన శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేసిన దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మంథనికి వెళ్తున్న సందర్భంగా పాలకుర్తి నాయకులు సోమవారం ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, కేశోరాం కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర సమ్మయ్య నేతృత్వంలో అన్ని గ్రామాల నుంచి కార్యకర్తలు శ్రీధర్‌బాబుకు స్వాగతం పలికారు. ఈసాలతక్కళ్లపల్లి నుంచి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్‌తోపాటు బసంతనగర్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీకి క్రియాశీలక నాయకులు, కార్యకర్తలు శ్రీధర్‌బాబును మంథని ఫ్లైఓవర్ వద్ద కలిసి సాధారంగా ఆహ్వానించారు. శాలువాతో సత్కరించారు. టపాసులు కాల్చి ఆయనకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర సమ్మయ్య, పాత రవీందర్, సూర సంతోష్, తలారి శంకర్, కాల్వ అంజయ్య యాదవ్, సంపంగి కుమార్, మాదాసు రమేష్, దాడి పోచమల్లు తదితరులున్నారు.

## గల్ఫ్ కార్మికుల సమస్యలు పరిష్కారించాలని వినతి

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

గల్ఫ్ కార్మికుల సమస్యలు పరిష్కారించాలని కోరుతూ మెట్‌పల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో డిఏ రవీంధర్‌కు గల్ఫ్ కార్మికులు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈమేరకు వారు మాట్లాడుతూగల్ఫ్ దేశాలలో ఉన్నటువంటి ఉమ్మడి జిల్లాలైన కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, తెలంగాణలోని అన్ని జిల్లాల్లోని గల్ఫ్ కార్మికులు గత ఐదు ఆరు సంవత్సరాల నుండి స్వదేశం రాలేక అక్కడ ఉద్యోగాలు లేక, ఉద్యోగాలున్న జీతాలు లేక ఎన్నో అష్టకష్టాలు పడుతున్నారాని వీసాలు లేని కార్మికులకు వీసాలు అందేలా, జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, ఎవరైనా స్వదేశం రావాలనుకుంటే గల్ఫ్ కార్మికులకు తక్షణమే స్వదేశానికి వచ్చే ఏర్పాట్లు ప్రభుత్వం చేయాలని ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోరుమంతుల సురేంధర్, కూర్మ దేవయ్య, దయ్య రఘు, నీరటి నరేంధర్, బాలరాజ్, సోమిడి శ్యామ్, మద్దెల నారాయణ, మద్దెల వేణు, బూరం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## నకిలి విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

నకిలి విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకొబడునని మెట్‌పల్లి సిఐ లక్ష్మీనారాయణ, వ్యవసాయాధికారి షాహిద్ అలీలు తెలిపారు. సోమవారం పట్టణంలోని విత్తన డీలర్లషాపులను వ్యవసాయాధికారులతో కలిసి పోలీసులు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విత్తనాల రిజిష్టర్లు, నిల్వ బ్యాలెన్స్, స్టాక్ పాయింటలను తనిఖీ చేశారు. ఈ మేరకు వ్యవసాయాధికారి షాహిద్ అలీమాట్లాడుతూ విత్తన డీలర్లు నకిలి విత్తనాలు అమ్మరాదని, ఒకవేళ అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకొబడునని తెలిపారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేయు సమయంలో రశీదు తీసుకోవాలని సూచించారు. ఈ ఈ కార్యక్రమంలో ఎస్సై శ్యామ్‌రాజులు, రాంచందర్ సిబ్బందిలు పాల్గొన్నారు.

# దళితుల,బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి

## జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సమాజంలో దళితులు, బలహీన వర్గాల హక్కుల కోసం వారి జీవితాల్లో మార్పు కోసం భాగ్యోదయం భాగ్యరెడ్డి వర్మ పోరాడానికి ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ ఆరుణ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయంలో భాగ్యరెడ్డి వర్మ జయంతి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ మాట్లాడుతూ సమాజంలో జోగిని దేవదాసి, బస్విని వ్యవస్థను వ్యతిరేకిస్తూ తిరుగుబాటు చేసి దళితులు అణగారిన వర్గాల ప్రజల్లో చైతన్యం రగిలించేందుకు భాగ్యరెడ్డి వర్మ కృషి చేశాడని అన్నారు. దళిత బాలికలను చదివించేందుకు 26 పాఠశాలలను ఏర్పాటు చేశారన్నారు. మూడాచారాలు,సారా నిషేదంపై ఉద్యమం చేశాడన్నారు. ఇలాంటి గొప్ప సంఘసంస్కర్త భాగ్య రెడ్డి, గురించి ప్రజలందరికి తెలిసేలా జయంతిని రాష్ట్ర ప్రభుత్వ పండగగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్‌జయంతి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అకునూరి శంకరయ్య, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, డిపిఆర్ఓ దశరథం, ఎస్సి కార్పొరేషన్ వినోద్, రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



జిల్లా పోలీస్ కార్యాలయంలో దళిత వైతిళికులు ,సంఘ సంస్కర్తగా ప్రఖ్యాతులైన భాగ్య రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు సోమ వారం జయంతి సందర్భంగా చిత్రపటానికి జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ పూల మాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ భాగ్యరెడ్డి ఒక గొప్ప సంఘ సంస్కర్త దళితు వైతాళికుడు అని కొనియాడారు. స్వాతంత్ర్యంకు ముందు దళితుల హక్కులు, సమానత్వం కొసం పోరాడిన గొప్ప వ్యక్తి అని అన్నారు. భాగ్య రెడ్డి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. హైదరాబాద్ సంస్థానంలో అనేక దళిత బాలికల పాఠశాలలను స్థాపించి వేల మంది విద్యార్థులకు విద్య అందించి వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రవికుమార్, అడ్మినిస్ట్రేషన్ అధికారి హమ్మదుల్ల ఖాన్ కార్యాలయాం సిబ్బంది పాల్గొన్నారు.

## దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందించిన బొద్దుల లక్ష్మణ్

ఎలిగేడు,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో మరణించిన కొప్పుల యేసయ్య దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం చేయాలని స్థానిక నాయకులు కెసిఆర్ సేవాదళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు,పద్మశాలి సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు,జూలపల్లి మండల జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌ని కోరగా,వెంటనే స్పందించి కెసిఆర్ సేవాదళం పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శ చాతళ్ళ కాంతయ్య ద్వారా అందించడం జరిగింది. అడగగానే స్పందించి ఆర్థిక సహాయం అందించిన జూలపల్లి ముద్దు బిడ్డ బొద్దుల లక్ష్మణ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కులసంఘం పెద్ద మనుషులు,గ్రామస్థులు. ఈ కార్యక్రమంలో కుల సంఘం పెద్ద మనుషులు సంధి జయరాజు,దొంంత అనంత రాము,సంధి స్వామి,దొంత సంజీవ్,కొప్పుల అజిత్,తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్‌లో కంటి వెలుగు ప్రారంభం

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ అట్టపల్లి రమ్య సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు సంపత్, సాయి, ప్రభాకర్ తదితరులు కంటి వెలుగు కార్యక్రమంలో సేవలు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిరుపేదలకు గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది అర్చన, జ్యోతి, రేణుక, ఆశా కార్యకర్తలు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## రైతులు జీలుగు విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

**- ఎంపీపీ,జెడ్పిటిసి**

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



రైతులు సబ్సిడీపై ప్రభుత్వం అందజేస్తున్న జీలుగు విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని కాల్వశ్రీరాంపూర్ ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్,జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డిలు అన్నారు. సోమవారం కాల్వశ్రీరాంపూర్,కూనారం సహకార సంఘాల్లో రైతులకు జీలుగు విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు పంట దిగుబడులు పెంచేందుకు ప్రభుత్వం సబ్సిడీపై జీలుగు విత్తనాలను అందజేస్తుందని 30 కిలోల బస్తకు ఎనిమిది వందల యాభై రూపాయలు చెల్లించి తమ పొలాల్లో దిగుబడి కోసం చల్లుకోవాలని సూచించారు. కాల్వశ్రీరాంపూర్,కూనారం వ్యవసాయ సహకార సంఘాల్లో సహకార సంఘాల్లో అందుబాటులో ఉన్నాయని రైతులు తమ పట్టాదార్ పాస్‌బుక్ తీసుకొని జీలుగు విత్తనాలను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూనారం సింగిల్ విండో చైర్మన్ గజ్వేల్లి పురుషోత్తం,మండల రైతు బంధు సమితి అధ్యక్షులు దేవన్న,ఎంపీటీసీ రమా రాయమల్లు,ఉపసర్పంచి ఏవో నాగార్జునలతో పాటు ఏఈవోలు,సింగిల్ విండో డైరెక్టర్లు పాల్గొన్నారు.

## కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**- ముత్తారం ఎస్ఐ బేతి రాములు**

ముత్తారం, ప్రభాతవార్త.



కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ముత్తారం ఎస్ఐ బేతి రాములు హెచ్చరించారు. ముత్తారం మండలంలోని ఫర్టిలైజర్స్ దుకాణాల్లో, గోదాముల్లో, అనుమానం ఉన్న ప్రదేశాలను మండల వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్‌తో కలిసి ఆయన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ బేతి రాములు మాట్లాడుతూ ముత్తారం మండలంలో నకిలీ విత్తనాల విక్రయాలు, రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు. ఎవరైనా ఫర్టిలైజర్స్ దుకాణదారులు రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అంతేగాకుండా నకిలీ విత్తనాలను రవాణా చేసినా చట్టపరంగా చర్యలుంటాయని హెచ్చరించారు. నకిలీ విత్తనాల విక్రయాలు, రవాణా విషయంలో ప్రత్యేకంగా దృష్టి సారించి, తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, నకిలీ విత్తనాలు విక్రయించి, రవాణా చేసి అవసరమైతే పిడి యాక్ట్‌లు సైతం పెడుతామని హెచ్చరించారు.




## డబుల్ బెడ్‌రూంల చెక్కుల పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త :



గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులకు మంజూరీ అయిన మొదటి విడత చెక్కులను సోమవారం జడ్పిటిసి కొమిరిశెట్టి విజయ అందజేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వంత స్థలం ఉండి డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించుకుంటున్న వారికి ప్రభుత్వం అందిస్తున్న డబుల్ బెడ్‌రూం పథకంలో భాగంగా మొదటి విడత కింద గ్రామంలోని 30మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఒక్కొక్క లబ్ధిదారునికి పూర్తి అయిన బెస్‌మిట్ కింద రూ85వే5వందల చెక్కులను అందజేశారు.

## ఆయిల్‌ఫాం సాగుపై రైతులకు అవగాహన

గంభీరావుపేట, ప్రభాతవార్త :



ఆయిల్‌ఫాం పంట సాగుపై రైతులకు వ్యవసాయ అధికారులు సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని రైతువేధికలో ఆయిల్‌ఫాం పంట సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి అనూష మాట్లాడుతూ..ఆయిల్‌ఫాం పంటను సాగు చేయడం వలన రైతులకు కలిగే లాభాలతో పాటు రైతులకు అవసరమైన విత్తనాలు, సబ్సీడీలు, సంబంధిత కంపెనీలు అందజేయడమే కాకుండా పండిన పంటను సైతం కంపెని యాజమాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. మండల కేంద్రంలో ఆయిల్‌ఫాం పంట సాగు చేస్తున్న లక్కిరెడ్డి కమలాకర్‌రెడ్డి,ముత్తయ్యగారి నాగరాజు అనే రైతులకు విత్తనాలు అందించిన ప్రియునిక్ కంపెని ప్రతినిధి ప్రేమ్‌సాయిరెడ్డి, స్థానిక వ్యవసాయాధికారులు సన్మానం చేసి, పంట కొనుగోలు ఒప్పంద పత్రంను అందజేశారు. పంట మార్పిడి వలన భూసారం పెరిగి పంటలు అధిక దిగుబడి వస్తుందని, రైతులు పంటమార్పిడి చేసి ఆయిల్‌ఫాం పంట సాగుచేయడంపై దృష్టి సారించాలన్నారు. కార్యకక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ మల్యాల రాజ్‌వీర్, రైతులు బాలకిషన్‌రావు, నాగారపు దేవేందర్, బోయన్నగారి లింగం, వ్యవసాధికారులు, బీఆర్ఎస్ నాయకులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భాగ్యరెడ్డివర్మ జయంతి వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త :

తెలుగు రాష్ట్రాల దళిత ఉధ్యమాలకు ఆధ్యుడు భాగ్యరెడ్డివర్మ 135వ జయంతి వేడుకలను సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో పాటి రాజం విగ్రహం ముందు భాగ్యరెడ్డి చిత్రపటానికి పూల మాలలువేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలుగు రాష్ట్రాలకు భాగ్యరెడ్డి చేసిన సేవలను కొనియాడారు. అదే విధంగా మండల రెవెన్యూ కార్యాలయం ముందు రెవెన్యూ అధికారులు జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో మాలమహానాడు మండల అధ్యక్షుడు లక్కం బాబు, జిల్లా నాయకులు దోసల ప్రేమ్‌కుమార్, ఎగదండి రవి, టెకుమల్ల రవి, పిట్ల రవి, వంశీబాబు, వెంకటనర్సు, గాధం పాపయ్య, జెల్ల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు కొనసాగిన ఎస్‌సిఇయు రాష్ట్ర మహాసభలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖని కేంద్రంగా జరుగుతున్న సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర 16వ రాష్ట్ర మహాసభలు రెండవ రోజు సోమవారం కొనసాగాయి. మహాసభల ప్రారంభ సూచికగా సిఐటియు జెండాను యూనియన్ అఖిల భారత కోశాధికారి ఎం.సాయిబాబు ఆవిష్కరించారు. కార్మికోద్యమ నాయకుడు పర్స సత్యనారాయణ 8వ వర్ధంతి సందర్భంగా ముందు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి, నాయకులు ఎస్.వెంకటస్వామి, కె.రాజన్నల అధ్యక్ష వర్గంగా జరుగుతున్న ఈ సభల్లో సిఐటియు అఖిల భారత కోశాధికారి ఎం.సాయిబాబు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ ప్రారంభోపన్యాసం ఇచ్చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తరువాత ప్రభుత్వ రంగ పరిశ్రమలను నిర్వీర్యం చేసే ప్రక్రియ వేగవంతం చేస్తున్నారని, ఉత్పత్తిలో కీలకమైన కార్మిక వర్గానికి హక్కులు లేకుండా చేస్తున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరికొకరు వేరుగా కనబడుతున్న అనుసరించే విధానాలు మాత్రం ఒకటిగానే ఉంటున్నాయని, కార్మిక వర్గం అనుక్షణం ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల పట్ల అప్రమత్తతతో మెలిగి పోరాటం చేస్తేనే ప్రభుత్వాలు వెన్కు తగ్గుతాయని అన్నారు. ఈ మహాసభల్లో యూనియన్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్



మంద నర్సింహా రావు, బి.మధు, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు, జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, మేదరి సారయ్య, మెండ శ్రీనివాస్, ఆసరి మహేష్, కంపేటి రాజయ్య, సాంబార్ వెంకటస్వామి, విజయగిరి శ్రీనివాస్, దోమ్మేటి కొమురయ్య, అల్లి రాజేందర్, విజయ్ కుమార్ రెడ్డి, వై.వెంకటేశ్వర్లు, గోదారి భాగ్య రాజు, వివిధ బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులతోపాటు అన్ని ఏరియాల నుంచి 200 మంది ముఖ్య కార్యకర్తలు హాజరయ్యారు.

# దళిత వైతాళికుడుగా ప్రసిద్ధి చెందిన భాగ్యరెడ్డి వర్మ సంఘ సంస్కర్త

**- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** దళిత వైతాళికుడుగా ప్రసిద్ధి చెందిన భాగ్య రెడ్డి వర్మ గొప్ప సంఘ సంస్కర్త జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.సోమవారం జిల్లా సమీకృత సముదాయాల భవనంలో భాగ్యరెడ్డివర్మ 135వ జయంతి సందర్భంగా అదనపు కలెక్టర్లు బిఎస్ లత,మంద మకరంద్,జిల్లా అధికారులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి,వారి అభ్యున్నతికీ గట్టి పునాదుల వేశాడని,జగన్మిత్రమండలి,మన్య సంఘం,సంఘ సంస్కార నాటకమండలి,అహింసా సమాజంలను స్థాపించి హైదరాబాద్ ప్రాంతంలో సంఘ సంస్కరణలకై కృషి చేశాడని పేర్కొన్నారు.మాదరి వెంకయ్య,రంగమాంబ దంపతులకు 1888 సంవత్సరం,మే 22 తేదీనా రెండవ సంతానంగా జన్మించిన భాగయ్య,ఆ తర్వాత కాలంలో తన పేరును భాగ్యరెడ్డిగా మార్చుకున్నాడని ఆమె తెలిపారు.భాగ్యరెడ్డి 1906లో షెడ్యుల్డు కులాల బాలబాలికలకు విద్యను నేర్పడం కోసం హైదరాబాద్‌లోని ఈసామియా బజారులో జగన్మిత మండలిని స్థాపించాడని,భాగ్యరెడ్డి వర్మ అంటరాని కులాల ఉద్ధరణకై 1911లో మన్యసంఘాన్ని ఏర్పాటు చేశారు.భాగయ్య చిన్నప్పటి నుంచి చరిత్ర,విజ్ఞానం పట్ల ఎంతో శ్రద్ధ కనబర్చేవాడని వీరిఇంటికి శైవమత గురువు తరుచూ వచ్చి భోదనలు చేసేవారని తెలిపారు.ఆర్యులు భారతదేశానికి వలస వచ్చినారు. రెడ్డి అన్నపదం రేడు నుండి వచ్చిందని దీనికి అర్థం పాలకులు అని ఆయన చెప్పేవారు అని గుర్తు చేశారు.ఇది బాగయ్య మనసులో ఎంతగా నాటుకు పోయిందంటే మా పూర్వీకులు పాలకులే కదా! నేను పాలకుడిని ఎందుకు కాకూడదు అని ఆయన తన పేరు చివరన రెడ్డిని చేర్చుకున్నాడని తెలిపారు.అట్లా బాగయ్య భాగ్యరెడ్డిగా మారాడని,ఆతరువాత 1913లో ఆర్యసమాజ్ వార్షిక సదస్సులో ఆయన సమాజానికి చేసిన సేవలకు గుర్తింపుగా వర్మ అన్న బిరుదును ప్రధానం చేశారని దాంతో ఆయన భాగ్యరెడ్డి వర్మగా గుర్తింపు పొందారు.భాగ్యరెడ్డి వర్మ 1939 ఫిబ్రవరీ 19న క్షయ వ్యాధితో హైదరబాద్‌లో మరణించాడని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,కలెక్టరేట్ పరిపాలన అధికారి,కలెక్టరేట్ పర్యవేక్షకులు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# దళిత ఆత్మగౌరవ పతాక భాగ్యరెడ్డి వర్మ

**- నగరంలో అధికరికంగా భాగ్యరెడ్డి వర్మ 135వ జయంతి వేడుకలు**

**- రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**





**కరీంనగర్ ప్రభాతవార్త:** అణగారిన వర్గాలకు నాణ్యమైన విద్యను అందించి విద్యా విప్లవం సృష్టించిన మహానుభావుడు డాక్టర్ భాగ్యరెడ్డి వర్మ అని రాష్ట్ర బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. సోమవారం తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో సివిల్ హాస్పిటల్ చౌరస్తాలో డాక్టర్ భాగ్యరెడ్డి వర్మే 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి మంత్రి గంగుల కమలాకర్, మేయర్ వై.సునీల్‌రావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. భాగ్యరెడ్డి వర్మ, అణగారిన వర్గాలకు విద్య విప్లవాన్ని సృష్టించి మాహాత్మ జ్యోతి రావు పూలే వారసత్వాన్ని కొనసాగించిన భాగ్యరెడ్డి వర్మ మహనీయుడని అన్నారు. వారి స్ఫూర్తితో హైదరాబాద్ నగరంలో భాగ్యరెడ్డి వర్మ పాఠశాలను ప్రారంభించి చదువను అందించరన్నారు. బౌద్ధ సాంస్కృతిక ఉద్యమాన్ని సైతం కొనసాగించారన్నారు. బౌద్ధ సాంస్కృతిక ఉద్యమాన్ని కొనసాగించడమె భాగ్యరెడ్డి వర్మకు నిజమైన నివాళి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మేదరి భాగ్యరెడ్డి వర్మ జయంతి వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వై.సునీల్‌రావు, జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ ఉప సంచారకులు నెతినియల్ ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు మేడి మహేష్, కాలువల రామచంద్రం, దామెర సత్యం, కాడ శంకర్; నాయిని ప్రసాద్, బొగ్గుల మల్లేశం, గంటల రేణుక, వెన్న రాజ మల్లయ్య, పలువురు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల మద్దతు ప్రైవేట్ బడికా... ప్రభుత్వ బడికా

**ముస్తాబాద్, ప్రభాతవార్త:** పాఠశాలలు ప్రారంభమయ్యే రోజులు దగ్గర పడుతున్న కొలది పేరంట్స్ పిల్లలను ప్రైవేట్ బడికి పంపాలా... ప్రభుత్వ బడికి తోలాల అనే మీమాంసలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికే ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు తొలి దశ క్యాంపెయినింగ్ పూర్తి చేసుకొని, మలిదశకు సిద్ధమవుతున్న తరుణంలో కస్తూర్బా, ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశ కోసం దరఖాస్తులు స్వీకరిస్తుండగా, కార్పొరేట్ స్థాయిలో స్థానిక ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం హంగు ఆర్భాటాలు చేస్తుండటంతో విద్యార్థుల తల్లిదండ్రులు కేజీ టూ పీజీ ఉచిత విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలా, ప్రైవేట్ పాఠశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని అర్థం కాక అంతర్మథనంలో పడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనంతోపాటు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ సకల సౌకర్యాలతో అత్యాధునిక వసతులతో మన ఊరు మన బడిలో భాగంగా సర్వాంగ సుందరంగా ప్రభుత్వ పాఠశాలలకు వంత పాడటం శోచనీయమని పలు విద్యార్థి సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యా శాఖ అధికారులు మండలంపై దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేసి, అందుకు తగిన ప్రచారం కల్పించి, విద్యార్థుల తల్లిదండ్రుల మనసు మెప్పించి, ప్రభుత్వ బడిలో రానున్న విద్యా సంవత్సరానికి విద్యార్థుల చేరికలను ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలకు వంత పాడే వారిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.




# ఐఎన్‌టియుసి కృషితో జెబిసిసిలో చారిత్రాత్మక వేతన ఒప్పందం

**- బొగ్గు గని కార్మికులకు 19శాతం మినీమం గ్యారెంటీ బెన్‌ఫిట్**

**- ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా 3లక్షలకు పైగా ఉన్న బొగ్గు గని కార్మికులకు వేతన సవరణలో కార్మికుల ప్రయోజనాలను కాపాఇ మెరుగైన వేతన సవరణ జరిగేలా చూడటంలో జాతీయ కార్మిక సంఘం ఐఎన్‌టియుసి చురుకైన పాత్ర పోషించిందని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యంగా ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి.సంజీవ రెడ్డి క్రియాశీల పాత్ర పోషించడం వల్ల దేశంలో ఏ ప్రభుత్వ రంగ సంస్థలో లేని విధంగా బొగ్గు సంస్థల్లో 19శాతం మినిమం గ్యారెంటీ బెన్‌ఫిట్ లభిచిందని తెలిపారు. అదేకాకుండా కార్మికులకు అంతే అండర్ గ్రౌండ్ అలవెన్స్, ఎల్టీసీ తదితర అనేక అలవెన్సులపై 25శాతం పెంపుదల సాధ్యమైందని తెలిపారు. మరీ ముఖ్యంగా కార్మికులకు 5 రోజుల పితృత్వ సెలవులు లభించాయని, మొదటి నుంచి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా ప్రతిఘటించడమే కాకుండా చాలా వరకు కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయించడంలో ఐఎన్‌టియుసి పోషించిన పాత్ర వల్ల బొగ్గు గని కార్మికుల ప్రయోజనాలను కాపాడగలిగామని అన్నారు. ఇది కార్మికుల, కార్మిక సంఘాల సమష్టి విజయంగా ఆయన అభివర్ణించారు.

# ఎన్‌సిసి వార్షిక శిక్షణ శిబిరం-I ప్రారంభం

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** స్థానిక పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఎన్‌సిసి వార్షిక శిక్షణ శిబిరం-1 ప్రారంభించారు. ఈ శిక్షణ తరగతులకు వివిధ పాఠశాలలు, కళాశాలల నుంచి సుమారు 600 మంది ఎన్‌సిసి క్యాడెట్స్ పది రోజుల పాటు శిక్షణ తీసుకొనుచున్నారని సిఓ తెలిపారు. ఈ శిక్షణ తరగతులను 9 తెలంగాణ ఎన్‌సిసి బెటాలియన్ కరీంనగర్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ డానియల్ లోట్జెమ్ ప్రారంభించారు. ఎన్‌సిసి క్యాడెట్లుకు ఈ శిక్షణ తరగతులు వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, ఇందులో ప్రతి క్యాడెట్లుకు ఫైరింగ్, వెపన్ డ్రిల్, యోగా, ఆర్మికి సంబంధించిన వాటిలో శిక్షణను ఇవ్వడం జరుగుతుందని, ఈ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఎన్‌సిసి(ఎబిసి) సర్టిఫికెట్ కోసం అర్హత సాధిస్తారని తెలియజేశారేఉ. ఇలాంటి శిక్షణ కార్యక్రమం వలన యువతలో ఆర్మిలో చేరడం కోసం ఆసక్తి పెరుగుతుందని, ఇలాంటి కఠినమైన శిక్షణ వలన విద్యార్థులు తమ ఆశయ సాధన కోసం ఎలాంటి పరిస్థితులైనా ఎదుర్కొనే ఆత్మస్థైర్యం పెరుగుతుందని, నేటి యువతనే రేపటి దేశ భవిష్యత్ అని వివరించారు. ఈ కార్యక్రమంలో సుభేదార్ మేజర్ సాగర్ సింగ్, కాప్టెన్ కిరణ్‌జ్యోతి, ట్రైనింగ్ ఆఫీసర్లు జ్యోతిలక్ష్మి, మ్యాగీ, ప్రకాష్, వి.రాజేష్, సందీప్‌కుమార్, ట్రైనింగ్ జెసిఓ బాల షన్ముగం తదితరులు పాల్గొన్నారు.



# దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**- మానకోండూర్ శాసన సభ్యులు రసమయి బాలకిషన్**



**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాలను మానకొండూర్ నియోజక వర్గంలో వైభవంగా జరుపుకోవాలని రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్,మానకొండూర్ శాసన సభ్యులు రసమయి బాలకిషన్ పిలుపునిచ్చారు.సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ జిల్లా అద్యక్షుడు జీ.వీ.రామకృష్ణా రావు, నియోజక వర్గంలోని ఆయా మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, బీఆర్ఎస్ ముఖ్యనాయకులతో ఆయన సమీక్షించారు. అనంతరం విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సారధ్యంలో తెలంగాణ స్వరాష్ట్రం సాధించుకున్న తరుణంలో జూన్ 2 నుంచి 21 రోజుల పాటు దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకొనుటకు నిర్ణహించినట్లు ఆయన తెలిపారు.ఇందులో భాగంగా మానకొండూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో దశాబ్ది వేడుకలను అత్యంత వైభవంగా జరిగేలా ప్రతి ఒక్కరూ కృషీ చేయాలని ఆయన కోరారు. మండల కేంద్రాల్లో ధూంధాం సాంస్కృతిక కార్యాక్రమాలతో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అనేక ప్రత్యేక కార్యక్రమా నిర్వహాన కోసం ఏర్పాట్లు చేపట్టామనితెలిపారు.ఇందులో ప్రజలు భారీ సంఖ్యలో భాగస్వాములై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అద్యక్షుడు రావుల రమేష్ ,మన్నెంపల్లి ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్,రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి,మండల సర్పంచ్‌ల ఫోరం అద్యక్షడు ఇనుకొండ జితేందర్ రెడ్డి ,పాశం అశోక్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# హుజురాబాద్‌లో ఆత్మీయ సదస్సుకు... ఆత్మీయులు కరువైయ్యారు

**- రాష్ట్రంలో వెనుకబడ్డ నియోజకవర్గం.. ఈ ఇద్దరి మధ్య సైక్యత కరువైంది**

**- బిఆర్ఎస్ శ్రేణుల ఎదురుచూపులు**




**జమ్మికుంట, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఆగమేగాలమీద మరో ఆరు మాసాలలో శాసనసభ ఎన్నికలు ముంచుకస్తుండడంతో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసిఆర్) ముడోవ సారి ప్రభుత్వ పగ్గాలు ఎలగైనా చేజెక్కించుకోవాలని.. వ్యూహ ప్రతివ్యూహాలతో తనదైన రాజకీయ ఎత్తుగడలతో ప్రజల ముందుకు పోవడానికి రాష్ట్ర వ్యాప్తంగా రెడ్ కార్పెట్ పరుస్తూ..(కడుపులో లేకున్న) ప్రజలను కౌగిలించుకోవడానికి సరికొత్త ఎత్తుగడతో గత నెల రోజులుగా 119 నియోజకవర్గాల పరిధిలో ఆత్మీయ సమ్మేళనాలు (సదస్సు)లు ఏర్పాటు చేసుకుని 9 సంవత్సరాల కాలంలో చేపట్టిన ప్రజాసంక్షేమ కార్యక్రమాలను ప్రజల ముంగిట దర్పణంగా ఉంచేందుకు నూతన ఉత్సాహంతో ముందుకు సాగాలని ఆధేశాలు జారీ చేయగా రాష్ట్ర నలుమూలాల బిఆర్ఎస్ ప్రథమ, ద్వితీయ శ్రేణి నేతలు కదంతొక్కుతుంటే.. రాష్ట్రానికే తలమానికంగా నిలువెత్తు దర్పణంగా నిలబడ్డ హుజురాబాద్ నియోజకవర్గంలో అధికార బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు.. అన్ని ఉండి అల్లుని నోట్ల శని అన్నట్లు ఈ ఇద్దరి నేతల మధ్య సైక్యత లేకపోవడం వల్లనే ఇక్కడ బిఆర్ఎస్ పార్టీ ఇప్పటి వరకు ఆత్మీయ సమ్మేళనాలు కానీ, ఆత్మీయ సదస్సు నిర్వహించకపోవడం విడ్డూరమని సాక్షాత్తు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విప్, ఎమె ల్సీ పాడి కౌశిక్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీకి ప్రాతినిథ్యం వహిస్తున్న హుజురాబాద్ నియోజకవర్గంలో అంతర్గతంగా ఆదిపత్యపోరు దిశగా కొన్ని గ్రూపులు ఉన్నప్పటికి తీరసమయానికి అంత ఒకటిగానే కనిపిస్తున్నారు. కరీంనగర్ జిల్లాలో 13శాసనసభ స్థానాలలో ఆత్మీయ సమ్మేళనాలు జోరుగా సాగుతున్నప్పటికి ఇక్కడ ఇంత వరకు ఆ ఊసే లేకుండాపోయింది. 20నెలల క్రితం జరిగిన హుజురాబాద్ బైపోల్స్‌లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను బరిలో నిలిపి హోరాహోరిగా పొరాడినప్పటికి గెల్లు పరాజయం పాలైనప్పటి నుండి పాడి కౌశిక్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ అధిష్టానంతో హుజురాబాద్ నియోజకవర్గంపై దృష్టి సారించి పూర్తి స్థాయిలో నియోజకవర్గం పగ్గాలు చేపట్టాడు. ఇటు గెల్లు శ్రీనివాస్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పోరేషన్ చైర్మన్ పదవి వరించగా, వీణవంక మండల కేంద్రానికి చెందిన మరోనేత పిట్టల రవీందర్‌ను రాష్ట్ర మత్స్యసహాకార సంఘ చైర్మన్‌గా ప్రభుత్వం నియామకం చేసింది. హుజురాబాద్ నియోజకవర్గంలో రాష్ట్ర స్థాయిలో ఆత్మీయ సమ్మేళనం (సదస్సు) జరిపించే శక్తి ఉన్న రాష్ట్ర బిసి కమీషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోమన్ రావు, రాష్ట్ర ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, రాష్ట్ర ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి, టూరిజం కార్పోరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, మత్స్యశాఖ చైర్మన్ పిట్టల రవీందర్, కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ ఆరుగురు ఆగ్రశ్రేణి అతిరథ మహారథులు కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించలేకపోవడంపై హుజురాబాద్ నియోజకవర్గంలో సర్వత్ర చర్చానీయాంశమైంది.

**రేపటి హుజురాబాద్ అభ్యర్థి కౌశిక్.. ? గెల్లా...?**

హుజురాబాద్ నియోజకవర్గంలో ఈ సారి జరుగనున్న ఎన్నికలలో భారతీయ జనాతా పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను ఏవిధంగా ఓడించడానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధిష్టానం 5మండలాల పరిధిలో ఆరుగురు గ్రేడ్-1 లీడర్లను 20మాసాల కాలంలో సిద్దచేసి పెట్టిన ఒకరిద్దరి మూలంగా మిగతా నలుగురు ముందుకు అడుగులు వేయలేక వెనుకకు రాలేక కొట్టుమిట్టాడుతున్నట్లు ఆ పార్టీ శ్రేణులు బాహటంగా అంటున్నారు. హుజురాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పగ్గాలు కౌశిక్ రెడ్డికి ఇచ్చి గెల్లు శ్రీనివాస్ యాదవ్‌కు టూరిజం కార్పోరేషన్ చైర్మన్ అప్పగించినప్పటికి వీరివురి మధ్య ఇంకా స్నేహపూర్వకంగా వాతవరణం నేటి వరకు ఏర్పడలేదని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి అని నాలుగు మాసాల క్రితం జమ్మికుంటలో జరిగిన ప్రజా బహిరంగ సభలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటిఆర్) కౌశిక్ రెడ్డి మీకు కాబోయే ఎమ్మెల్యే అంటూ బహిరంగ ప్రకటన చేసారు. అప్పటి వరకు బిఆర్ఎస్ పార్టీ భిపాం నాకంటే.. నాకేనంటూ ఎదురుచేసిన అరడజన్ మంది నేతల ఆశలు ఆనాడే ఆవిరైపోయాయి. గత రెండు మాసాల క్రితం ఒకే రోజు 5మండలాల పరిధిలో పార్టీ శ్రేణుల అంతర్గత సదస్సును నిర్వహించిన నియోజకవర్గ ఇంచార్జి పాడికౌశిక్ రెడ్డికి కమాలాపూర్‌లో, ఇల్లందకుంట మండలాల సమావేశంలో చిన్నచిన్న ఎదురైన సమస్యలు పత్రికల్లో రావడంతో ఇంటలిజెన్స్ వర్గాలు రాష్ట్ర ప్రభుత్వ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.

**ఇంతలో ఏమైందో.. ?**

నియోజకవర్గంలో పాడికౌశిక్ రెడ్డి పనితీరుపై ఎలాంటి రిపోర్టులు పార్టీకి అందయో తేలీదు కానీ, టూరిజం కార్పోరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ సతీమణి గెల్లు శ్వేత యాదవ్ రాజకీయాలలో పెద్ద అనుభవం లేనప్పటికి హుజురాబాద్ నియోజకవర్గంలోని 5మండలాల పరిధిలో కులమతాలకు అతీతంగా పేద, ధనిక అనే బేధం లేకుండా ఆపదలకు, సంపదలకు అహ్వానించే అందరి ఫంక్షన్‌లకు హాజరై ఆశీర్వాదించి వస్తున్నారు. గ్రామాలలో ఆమె వెళ్లిన పలుచోట్ల ఆమెకు విశేషమైన ఆధారణ కూడా లభించింది. కొన్ని కార్యక్రమాలలో శ్వేత యాదవ్ రేపు రానున్న రోజుల్లో మీ అందరి ఆశీస్సులు మాకు ఉండాలంటూ ఆమె ప్రజలను ప్రాదేయపడింది.. దీనితో నియోజకవర్గంలో గత కొద్ది రోజులుగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డికి ప్రత్యర్థిగా గెల్లు శ్రీనివాస్‌కు రాష్ట్ర పార్టీ అధిష్టానం ఏమైన సంకేతాలు ఇచ్చిందా..? అన్న చర్చలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే అత్మీయ సదస్సులు నిర్వహిస్తే సంకేతాలు ప్రజల్లోకి ఎలా వెళ్తాయోనన్న సందిగ్ధంలో కొట్టుమిట్టడుతున్నారు.



**కౌశిక్ వ్యూహం ఇదే...:** హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రథమ, ద్వితీయ శ్రేణి బిఆర్ఎస్ పార్టీ నేతలను ఎకదాటిపై తీసుకువచ్చి గ్రామ బూత్ స్థాయిలో పార్టీని పటిష్టంచేసే ఆలోచనలో కౌశిక్ ముందుకు సాగుతున్నట్లు తెలుస్తుంది. నియోజకవర్గం వ్యాప్తంగా 5మండలాల పరిధిలో పటిష్టమైన చర్యలు తీసుకున్న తర్వాత ఆత్మీయ సమ్మేళనానికి రాష్ట్ర పెద్దలను ఆహ్వానించి ఘనంగా నిర్వహించాలని వ్యూహాలను రచిస్తున్నట్లుగా ఆయన అనుచర వర్గం అంటుంది.

**గెల్లు సన్మాన సభకు బ్రేక్ వేసింది ఏవరో...:** రాష్ట్ర టూరిజం కార్పోరేషన్ చైర్మన్‌గా గెల్లు శ్రీనివాస్ యాదవ్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం హుజురాబాద్‌లోనే పెద్ద బహిరంగ సన్మానసభ ఏర్పాటు చేయాలని ఆయన అనుచరవర్గం ప్రణాళికలు సిద్దం చేసినట్లు తెలిసింది. ఈ మే మాసంలో సన్మాన తేదిలు కూడా ఖరారు చేసినట్లు తెలిసింది. ఏం జరిగిందో ఏమో కానీ అనూహ్యంగా ఈ సన్మానసభను రద్దు చేసుకున్నారు. ప్రజల్లో తప్పుడు సంకేతాలు పోతాయని భావించినట్లు తెలిసింది. సన్మానసభకు కౌశిక్ రెడ్డిని సభ అధ క్షునిగా ఆహ్వానించేందుకు లోలోపల ప్రయత్నాలు జరుగుతున్నట్లు గెల్లు వర్గం నేతలు చర్చించుకుంటున్నారు. గెల్లు శ్రీనివాస్ యాదవ్ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ అధిష్టానానికి కట్టుబడి ఎలాంటి అరమరకలు లేకుండా బిఆర్ఎస్ పార్టీ విజయమే ధ్యేయంగా పాడికౌశిక్ రెడ్డి, గెల్లు శ్రీనివాస్ యాదవ్‌లు మిగతా నలుగురు ప్రథమ శ్రేణి నాయకులను కలుపుకుని ముందుకు పోతారా.. ? వీళ్ల సొంతింటి కుంపటితో ప్రజల ముందు పల్చనవుతారా.. వీరివురు నియోజకవర్గ ప్రజలను దృష్టిలో ఉంచుకుని సమలోచనలు చేయాలని ఈ ప్రాంత రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.



## ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు ఘన స్వాగతం



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** మంథని ఎమ్మెల్యే, మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక శాస్త్రినగర్ గుడి వద్ద సోమవారం కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి సుల్తానాబాద్ అంబేద్కర్ విగ్రహం వరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సర్పంచ్‌ల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు అంతటి అన్నయ్య యువసేన ఆధ్వర్యంలో యువకులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. కర్ణాకటలో మొన్న జరిగిన ఎన్నికల్లో ఇన్‌ఛార్జిగా వ్యవహరించి కరీంనగర్, మంథనికి వచ్చిన సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికి గజమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మినుపాల ప్రకాష్ రావు, సాయిరి మహేందర్, అంతటి అన్నయ్య గౌడ్ , ధన్నాయక్ దామోదర్, వేగోళం అబ్బయ్య గౌడ్, పన్నాల రాములు, చిలుక సతీష్, రఫీఖ్, రాజయ్య, రామలింగం, మోబిన్, సిద్ధ తిరుపతి తదితరులున్నారు.

## టిపిసిసి ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీల నిర్వహణ



**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా టిపిసిసి ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ నాయకులు వంగ రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ శక్తిని మేల్కొల్పే దిశగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ పోటీలలో 16 నుండి 35 సంవత్సరాల వయస్సుగల యువతీ యువకులు పాల్గొనవచ్చునని, ఆసక్తి గల వారు 7661899899 నెంబర్‌కు మిస్డ్‌కాల్ ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ ప్రక్రియ మొత్తం ఉచితంగానే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆన్‌లైన్ పరీక్షలో విజేతలకు మొదటి బహుమతిగా లాప్‌టాప్, రెండవ బహుమతిగా స్మార్ట్‌ఫోన్, మూడవ బహుమతిగా ట్యాబ్‌ను, అలాగే ప్రోత్సాహక బహుమతులుగా స్మార్ట్ వాచ్, ఇయర్‌పాడ్, పవర్‌బ్యాంక్‌లను అందిస్తామన్నారు. వీటితోపాటు ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలోని మహిళా టాపర్లకు ఎలక్ట్రిక్ స్కూటర్‌లను బహుమతిగా అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని ఇల్లందకుంట మండలంలోని యువతీ, యువకులు, విద్యార్థులు వినియోగించుకొని అధిక సంఖ్యలో పాల్గొని వారి ప్రతిభతో విలువైన బహుమతులను గెలుచుకోవాలని కోరుచున్నారు. ఈ పోటీల నిర్వహణ తేదీ తదుపరి వివరాలకు మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సంప్రదించ వలసిందిగా కోరుచున్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు అరెల్లి రమేష్, మంకు ఐలయ్య, మర్రి వీరారెడ్డి, జిల్లేల జలంధర్‌రెడ్డి, ముద్రబోయిన రాములు, గుండారపు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలి విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం మండలంలోని అన్ని గ్రామాల్లో ఫర్టిలైజర్ షాపుల్లో నకిలి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఇబ్రహీంపట్నం వ్యవసాయాధికారి దీపిక తెలిపారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయశాఖ, పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మండలంలోని పలు విత్తన విక్రయ దుకాణాలలో ఆకస్మికంగా సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ దుకాణపు నిర్వహకులు ప్రతిరోజు స్టాకు వివరాలు, విత్తన ధరలు స్టాక్ బోర్డుపై నమోదు చేస్తూ బిల్ బుక్స్, స్టాక్ రిజిష్టర్లు రాయాలని సూచించారు. నకిలి విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలు, పురుగులు మందులు అమ్మినచో చట్టపరంగా చర్యలు తీసుకొబడునని, నకిలి విత్తనాలు అమ్మితే పిడి యాక్ట్‌ను నమోదు చేయనున్నట్లు హెచ్చరించారు. రైతులు కూడా విత్తనాలు కొనే సమయంలో తప్పకుండా రశీదు తీసుకోవాలని సూచించారు. ఇబ్రహీం పట్నం మండలం ఎస్సై, ఏఈఓ నరేష్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



### అనాథ శవానికి

## అంత్యక్రియలు నిర్వహించిన సర్వ్ పీపుల్స్ స్వచ్ఛంధ సంస్థ



**జమ్మికుంట, ప్రభాత వార్త:** సమస్య ఏదైనా సంఘటన ఏదైనా వారికి సేవ చేయడమే సర్వ్ పీపుల్స్ స్వచ్ఛంధ సంస్థ లక్ష్యంగా పనిచేస్తుంది. జమ్మికుంట పట్టణంలో గత మూడు రోజుల క్రితం రైల్వే స్టేషన్ లో ఒక గుర్తు తెలియని వృద్ధురాలు మృతి చెందగా సోమవారం ఆ మృతదేహానికి సర్వ్ పీపుల్స్ స్వచ్ఛంధ సేవ సంస్థ నిర్వహకులు రాసమల్ల శేఖర్ అంత్యక్రియలు నిర్వహించారు. జమ్మికుంట పట్టణ పరిసర ప్రాంతాల్లో ఎక్కడ అనాథ శవం కనబడిన తన సొంత అంబులెన్స్ లో తీసుకెళ్ళి వారి దహన సంస్కారాలు చేయడంలో రాసమల్ల శేఖర్ ముందు వరుసలో ఉంటారు. తాను పేద కుటుంబంలో పుట్టినప్పటికి ప్రజా సేవా చేయాలన్న సంకల్పంతో తనకున్న శక్తి మేరకు అనాధలకు అన్నదానం చేయడం రోడ్లపై గాయపడ్డ వ్యక్తులను తన అంబులెన్స్ ద్వారా ఉచితంగా సేవలదించడం ఆయన గొప్పతనానికి నిదర్శనం అని పలువురు కొనియాడుతున్నారు. అయిన వాళ్ళు కాదనుకున్న ఈ రోజుల్లో ఏ బంధం సంబంధం లేని వ్యక్తులను ఏదైనా జరిగితే వెంటనే స్పందించే మంచి మనసున్న వ్యక్తిగా పలువురు చేత ప్రశంసలు అందుకుంటూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని పట్టణ వాసులు అంటున్నారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ.... తనకున్న శక్తి మేరకు అనాధలకు, అనాధ శవాలకు సేవ చేసుకుంటున్నారని దాతలు ఎవరైనా సహకరిస్తే భవిష్యత్తులో మరిన్ని స్వచ్ఛంధ కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంధ సేవ సంస్థ ఫౌండర్ రాసమల్ల శేఖర్, సభ్యులు రచ్చ రవి, కృష్ణ, ఎస్కె సలీం, పిట్టల సత్యానంద్, కైలాసకోటి శివ, తపాల వంశీ తదితరులు ఉన్నారు.

## బీరప్ప దేవాలయానికి బోరు మోటర్ కు జడ్పీ నిధుల ప్రోసిడింగ్ ఇచ్చిన జడ్పిటిసి



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** జమ్మికుంట మండలంలోని రంగమ్మపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహిస్తున్న బీరప్ప స్వామి కళ్యాణోత్సవానికి జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... కురుమల ఆరాధ్య దైవమైన బీరప్ప గుడికి లక్ష ఐదువేల రూపాయలతో మంచి నీరు, బోర్, మోటార్ కోసమై కరీంనగర్ జడ్పి నిధుల నుండి ప్రోసిడింగ్ పత్రాన్ని రంగమ్మ పల్లె గ్రామ ప్రజలకు అందజేస్తున్నామని ఆయన అన్నారు. నేను అడగగానే నిధులు మంజూరు చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామ దేవతల పట్ల సిఎం కేసీఆర్ మంచి అవగాహన ఉందని ఆయన గ్రామాలు బాగుంటేనే రాష్ట్రాలు బాగుంటాయని నమ్మే మొదటి వ్యక్తిని అన్నారు. కురుమల ఆరాధ్య దైవమైన బీరప్ప స్వామి ఉత్సవాలను రంగమ్మపల్లి గ్రావ ఎస్థులు ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఈ ఉత్సవాలను చూస్తుంటే మేడారం జాతర గుర్తుకు వస్తుందని గ్రామస్థుల ఐక్యత సంతోషాన్నిస్తుందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, గుడి కమీటి సభ్యులు పాల్గొన్నారు.

## ధర్మారంలో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు

**జమ్మికుంట, ప్రభాత వార్త:** గౌడ కులస్థులు ఎంతో పవిత్రంగా పూజించే శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలోని ధర్మారం గ్రామంలో ఘనంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలలో భాగంగా సోమవారం మాలధారణ, అభిషేకం, జల బిందెల కార్యక్రమం అంగరంగ వైభవంగా గౌడ కులస్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గీత కార్మికులు తెల్లని వస్త్రాలు ధరించి తలపైన జలబిందెలతో ఆలయంలోకి వెళ్ళి శ్రీ కంఠమహేశ్వర, సురమాంబ దేవి, మైసమ్మ తల్లి ప్రతిష్ట విగ్రహాలకు జలాభిషేకం చేశారు. ఇందులో భాగంగా గౌడశెట్టి పూజారులు దారి వెంట పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు చేసి వారు చేసిన నృత్యాలు గ్రామస్థులను ఆకట్టుకున్నాయి. మహిళలందరూ మంగళహారతులతో ఆలయానికి చేరుకుని గౌరీ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. తదనంతరం గౌడ కులస్థులు కొందరు మాలధారణ స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులైన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బొంగోని వీరన్న గౌడ్, గౌడ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పైడిపల్లి ఆనందం గౌడ్, గౌడ సంఘం కమిటి మెంబర్స్ బొంగోని శ్రీనివాస్ గౌడ్, పైడిపల్లి పెద్ద భీమయ్య గౌడ్, బుర్ర సంపత్ గౌడ్, పైడిపల్లి మల్లిఖార్జున్ గౌడ్, మండ ఎల్లయ్య గౌడ్ తో పాటు గౌడ కులస్థులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయితికి నిధులు ఇవ్వండి సార్లు

**- మోకరిల్లి వేడుకున్న వెంకటయ్యపల్లి సర్పంచ్ మేఘరాజు**



**గంగాధర ప్రభాతవార్త:** గంగాధర మండలంలోని ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో గ్రామ పంచాయితి బిల్లులు రావడం లేదని వెంటనే నిధులు ఇవ్వాలంటూ వెంకటయపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ మేఘరాజు అధికారులను వేడుకున్నాడు. అధికారులను గ్రామానికి రెండో సిఎ, ఉపాధిహామిలో నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్డు, నిర్మాణం జరిగిన గతంలో బారీ వర్షాలకు కూలిపోవడంతో పున: నిర్మాణం చేయడం జరిగిందని అన్నారు. నిర్మాణం చేసిన దానికి ఇప్పటి వరకు రికార్డు చేయడం లేదని అన్నారు. గతంలో వర్షాలకు వాగులో ఉన్న మంచినీటి పైపులైను కోట్టుకపోవడంతో స్పెషల్ ఫండ్ ఇవ్వాలని అసంపూర్తిగా నిర్మాణం ఉన్న అదనపు తరగతి గదికి నిదులు ఇవ్వాలని సమావేశంలో అధికారులను ప్రజా ప్రతినిధులను మోకాల్లపై ఉండి వేడుకోవడం జరిగిందని తెలిపారు.

## పారిశుద్ధ్య రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి



**రామడుగు ప్రభాతవార్త:** రామడుగు గ్రామాన్ని పారిశుద్య రహిత గ్రామంగా తీర్చిదిద్దడంలో పాలకవర్గ పనితీరు పట్ల గ్రామీణ అభివృద్ధి శాఖ హైద్రాబాద్ కమీషనర్ విజయరావు సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల పారిశుద్యాన్ని మెరుగు పర్చడంలో బాగంగా స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 లో చెపట్టిన స్పెషల్ సానిటేషన్ డ్రైవ్‌ను పర్యవేక్షించడానికి కమీషనర్ విజయరావు రామడుగు గ్రామంలో పర్యటించి చెత్త నిర్వహణ మురికి నీటి నిర్వహన, గ్రామ పారిశుద్య సెగ్రిగేషన్ షెడ్డు వినియోగం, నర్సరీ వైకుంఠదామాలను పరిశీలించారు. గ్రామ పారిశుద్యాన్ని సుస్థిరంగా కాపాడాలని మిగితా గ్రామాలు పోటిపడే విధంగా వాన నర్సరి బాగుందని అన్నారు. సేంద్రీయ ఎరువు బ్రాండ్‌గా తయారు చేసి ఇస్తున్నారని ప్రజల ద్వారా తెల్సుకుని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఒ హరికిషన్, స్వచ్ఛభారత్ కో ఆర్డినేటర్ రమేష్, ఎంపిడిఒ భాస్కర్‌రావు, ఎంపిఒ రాజశేఖర్ రెడ్డి, సర్పంచ్ పంజాల ప్రమీల జగన్‌మోహన్ గౌడ్, యూనిసెఫ్ క్లస్టర్ తాళ్ల వెంకటేష్, పంచాయితి కార్యదర్శి రేవంత్ రెడ్డి, మండల అధికారులు గ్రామ పంచాయితి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీ పై పచ్చిరొట్ట, జీలుగా, జనుము విత్తనాలు

**మల్యాల, ప్రభాత వార్త:** రాబోయే వానాకాలం 2023 సీజన్ కు గాను మల్యాల మండలంలో పచ్చిరొట్ట ఎరువులు అయిన జీలుగ, జనుము విత్తనములు 65 శాతం సబ్సిడితో అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ తెలిపారు. జీలుగ 30 కిలోల బ్యాగ్ రూ. 843, జనుము 40 కిలోల బ్యాగ్ రూ. 1225 లకు అందజేయనున్నట్లు తెలిపారు. విత్తనాలు ప్రాథమిక వ్యవసాయ కో ఆపరేటివ్ సొసైటిలు మల్యాల, పోతారం, నూకపల్లి, తక్కళ్ళపల్లి, అగ్రోస్ మల్యాల, డిసిఎంఎస్ మల్యాల 1, డిసిఎంఎస్ మల్యాల 2, డిసిఎంఎస్ మద్దుట్ల నందు జీలుగా బస్తాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు సమర్పించి పొందగలరని ఆయన కోరారు.

## పాత్రికేయుడు కుటుంబాన్ని పరామర్శించిన ఎంపిపి



**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మండల వార్త విలేకరి మిడిదొడ్డి పరశురామ్ తల్లి లక్ష్మి నర్సమ్మ (87) గురువారం మృతి చెందగా సమాచారం అందుకున్న ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్‌పిటిసి వనమాల సాధవా రెడ్డి లు ఆ గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులను మృతికి గల కారణాలను తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## మహనీయుల ఆలోచనా విధానాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ పాలన

**- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



మహనీయుల ఆలోచనా విధానాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ పాలన సాగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన శ్రీ భాగ్య రెడ్డి వర్మ 135వ జయంతి వేడుకలలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. శ్రీ భాగ్య రెడ్డి వర్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజల్వన చేసి జయంతి వేడుకలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాగ్యరెడ్డి వర్మ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని, మహనీయుల జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం వల్ల వారి ఆశయాలు ప్రజలకు తెలియజేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. సమానత్వ సమాజం కోసం భాగ్యరెడ్డి వర్మ ఎంతగానో కృషి చేశారని అన్నారు. విద్యతో సమాజంలో మార్పు సాధ్యమని భావించి వెయ్యి గురుకుల పాఠశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. దళిత బంధు పథకం ద్వారా దళితుల ఆర్థిక స్థితిగతుల మార్పునకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. విద్యం, వైద్యం, ప్రజల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వం ధ్యేయంగా ముందుకు సాగుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడి మధుసూదన్ శర్మ, జిల్లా ఎస్సీ సహాయ సంక్షేమ అధికారి ఎం.విజయపాల్ రెడ్డి, మహనీయుల ఆశయ సాధన సంఘం నాయకులు గుంటూరు కైలాసం, దళిత సంఘం నాయకులు మల్లేష్, అరికెల్ల లక్ష్మణ్, దాసరి కిషన్, కండె కరుణాకర్, దళిత నాయకులు కొంకటి లింగమూర్తి, కుక్క మనోజ్, వసతి గృహ సంక్షేమాధికారులు ఎం.అంజయ్య, ఆర్.తిరుపతి రెడ్డి, వివిధ శాఖ జిల్లా అధికారులు, సిబ్బంది, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వికసించిన మతసామరస్యం...

**భారత దేశం విభిన్న మతాల కలయిక. భిన్నత్వంలో ఏకత్వం... ఏకత్వంలో భిన్నత్వం అనేది భారత్‌కు మాత్రం సొంతం. హిందూ ముస్లిం భాయీ... భాయీ... నినాదం భారత్‌లో అణువణువు వినిపిస్తుంది. ఇటువంటి అరుదైన, అద్భుతమైన సందర్భాలు ఇక్కడ ఎన్నో కనిపిస్తాయి. కానీ ఒకరి మతాల పద్ధతులు... మరికొరికి పూర్తిగా తెలియవు. కానీ మనస్సులు మాత్రం కలిసే ఉంటాయి. అదే మత సామరస్యం అంటే. దీనికి నిలువెత్తు నిదర్శనంగా యైటింక్లయిన్‌కాలనీలో ఒక సంఘటన కనిపించింది.**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన మూల విరాట్ పునఃప్రతిష్టలో భాగంగా అయ్యప్ప మాల ధారణ దీక్ష నిర్వహించిన అయ్యప్ప స్వాములకు, భక్తులకు బిక్ష నిర్వహించి, అందరికీ ఆదర్శంగా, మతసామరస్యానికి ప్రతీకగా నిలిచాడు ముస్లిం సోదరుడు ఎస్‌కె.ఖరీం (గోరేభాయ్). ఆలయ ప్రధాన మూల విరాట్ పునః ప్రతిష్టలో భాగంగా అయ్యప్ప స్వామి ఆలయంలో నిత్యాన్న దానం జరుగుతున్న సంద ర్భంగా అయ్యప్ప స్వాములకు సోమవారం ఎస్‌కె.ఖరీం బిక్ష నిర్వహించారు. స్వయంగా అయ్యప్ప స్వాములకు వడ్డించి, తాను కూడా బిక్షలో పాల్గొని మతసామరస్యాన్ని



చాటి అందరికీ ఆదర్శంగా నిలిచాడు. పరస్పరం మతాలను గౌరవించు కోవాలనే ఉద్దేశ్యంతో ఎస్‌కె.ఖరీం బిక్షను నిర్వహించడం పట్ల పలువురు ఎస్‌కె.ఖరీంను అభినందంచడంతోపాటు ఆనం దం వ్యక్తం చేశారు. బిక్ష నిర్వహించిన ముస్లిం సోదరుడు ఎస్‌కె.ఖరీంను ఆలయ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శంకర్ నాయక్ అభినందించారు.

## రక్షణపై అన్ని యూనియన్ల ప్రతినిధులతో సమీక్ష

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.




ఓసిపి 3 ప్రమాదాలు, రక్షణపై అన్ని యూనియన్ల ప్రతినిధులతో సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిఎం ఎ.మనోహర్ అధ్యక్షతన సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆపరేషన్ ఎన్‌వికె శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా కార్పొరేట్ జిఎం సేఫ్టీ గురవయ్య రక్షణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రమాదాల నివారణ గురించి వివరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణిలోనే ఓసిపి 3 గని ఉత్పత్తిలో ఉత్తమ గని ఉండి ప్రమాదాలు జరుగడానికి గల కారణాలను అన్వేషించాలని, సింగరేణి ఓపెన్ కాస్టు ఉపరితల గనులలో నడిచే భారీ యంత్రాలపై తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని, వీటిపై ప్రతీ ఒక్కరికి అవగాహన కలిగించాలని, రక్షణపై పలు అంశాలను తెలిపారు. ప్రమాదాలు జరగకుండా ముందే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతీ ఒక్క ఉద్యోగి రక్షణపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ల ప్రతినిధులు ఐటి శ్రీనివాస్, బదావత్ శంకర్ నాయక్, కె.రవీందర్, తిరుపతి, వి.కుమారస్వామి, ప్రమోద్ కోషాల్, రాజారత్నయ్య, ఎ.రవికుమార్, మార్కండేయ, సిహెచ్.ప్రసాద్, దావు రమేష్, ఎస్.సత్తయ్య, ఉల్లి మొగిలి, ఎం.భూమయ్య, ఆర్జీ 2 ఉన్నత అధికారులు, అధికారులు ఎస్.సాంబయ్య, మధుసూదన్, బచ్చ రవీందర్, నర్సింహా రావు, ఎర్రన్న, ధనుంజయ, ఎస్.అనిల్ కుమార్, డి.రమేష్ బాబు, అశోక్ కుమార్, విజయ్ కుమార్, రామక్రిష్ణ, డాక్టర్ చంద్రశేఖర్, వెంకట రావు, సురేందర్ తదితరులున్నారు.

## ఖరీఫ్ సీజన్‌లో రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలి

**- మండల వ్యవసాయ అధికారిణి అనూష**

మంథని - ప్రభాతవార్త

వర్షాకాలం 2023-24 ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతుంది కాబట్టి ఎరువుల వ్యాపారులు రైతులకు నాణ్యమైన విత్తనాలను అధికారులు ధృవీకరించినవి విక్రయించాలని మండల వ్యవసా అధికారిణి పి.అనూష తెలిపారు. సోమవారం మంథని పట్టణంలోని ఎరువుల దుకాణాలను పోలీసుశాఖతో కలిసి తనిఖీ చేశారు. ఎరువుల దుకాణాల్లో నిల్వ ఉన్న వరి, పత్తి విత్తనాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎరువుల వ్యాపారులు తమ దుకాణాల్లో స్టాక్ బోర్డు తప్పనిసరిగా పెట్టాలని రైతులకు విక్రయించిన విత్తనాలకు సంబంధించిన రశీదులను అందించాలని అదేవిధంగా రైతులు కూడ కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన రశీదులు దగ్గర ఉంచుకోవాలన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించకుంటే వారిపైన చట్టపరంగా చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. రైతులు వి త్తనాలు కొనేసమయంలో కంపెనీ పేరు, గడువు తేదీ బరువు అన్ని సరిచూసుకోవాలన్నారు. అదేవిదంగా గ్రామాల్లో గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి తక్కువ ధరలకు విత్తనాలు సరఫరా చేస్తామని నమ్మించి రైతులను మోసం చేసే



అవకాశాలు ఉంటాయని రైతులు పూర్తిగ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్లను ఆమె తనిఖీ చేశారు. ఈ కార క్రమంలో ఎస్సై లు వెంకటేశ్వర్, రాణివర్మ తదితరులు పాల్గొన్నారు.




## హెచ్‌టి కాటన్ విత్తనాలు అమ్మిన వారిపై పీడీ యాక్టు నమోదు చేస్తాం

**- మండల వ్యవసాయఅధికారి అనూష**

మంథని - ప్రభాతవార్త



రానున్న ఖరీఫ్ సీజన్‌లో రైతులకు హెచ్‌టి కాటన్‌విత్తనాలు అమ్మే ఎరువుల వ్యాపారులపైన పీడీ యాక్టు నమోదు చేయటం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారిణి పి.అనూష తెలిపారు. సోమవారం మంథని పట్టణంలోని గాయత్రి, శ్రీరామ ఫెర్టిలైజం దుకాణాలను టాస్క్‌ఫోర్సు అధికారులతోకలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాటా్లడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు హెచ్‌టి కాటన్ విత్తనాలను విక్రయింఇంచిన వారిపైన కఠిన చర్యలు తీసుకోబడుతాయని రైతులు కూడ పూర్తి వివరాలు తెలుసుకుని విత్తనాలు కొనుగోలు చేయాలని ఆమె సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో టాస్క్‌ఫోర్సు ఎస్సై మదూసూదన్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో మర్చిపోయిన బ్యాగ్ అప్పగించిన కంట్రోలర్

మంథని - ప్రభాతవార్త



భూపాలపల్లి జిల్లా కొయ్యూర్‌లో సోమవారం ఆర్టీసీ బసు ్స ఎక్కిన మణిదీప్ అనే ప్రయాణికుడు తన బ్యాగ్‌ను బస్‌లోనే మర్చిపోయి మంథనిలో దిగివెళ్లిపోయాడు. బా ్యగ్ మరిచిపోయిన విషయాన్ని బస్టాండ్ లోని కంట్రోలర్ కెఆర్ రెడ్డికి సమాచాం ఇవ్వటంతో వెంటనే స్పందించిన కంట్రోలర్ భూపాలపల్లి నుండి మంచిర్యాలకు వెళ్లిన ఆర్టీసీ బస్సు కండక్టర్‌కు ఫోన్‌ద్వార సమాచారం తెలుపటంతో ప్రయాణికుడు మరిచిపోయిన బ్యాగ్ బస్‌లోనే ఉండటతో కండక్టర్ బిక్షపతి తీసుకుని మంథని లో కంట్రోలర్‌కు అందించాడు. కాగా బ్యాగ్ పోగోట్టుకున్న ప్రయాణికుడికి తిరిగి బ్యాగ్ అందించాడు. బ్యాగ్‌లో విలువైన ఒర్జినల్ పేపర్లతో పాటు కొంత డబ్బు ఉన్నట్టు ప్రయాణికుడు తెలిపారు. కాగా తనుపోగోట్టుకున్న బ్యాగ్‌ను సకాలంతో తనకు తిరిగి అప్పగించిన కంట్రోలర్ కెఆర్ రెడ్డికి అతను కృతజ ్ఞతలు తెలిపారు. ప్రయాణికుడి బ్యాగ్‌ను సకాలంలో స్పందించి అప్పగించిన కం ట్రోలర్ కెఆర్ రెడ్డిని కండక్టర్ బిక్షపతిని డిఎం శ్రీనివాస్ అభినందించారు.

## కటింగ్ లేకుండా సకాలంలో ధాన్యం కొనుగోలు చేయండి

మంథని రూరల్ - ప్రభాతవార్త

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యా న్ని కొనుగోలు కేంద్రాల్లో పోస్తే వాటిని సకాలంలో కొనుగోలు చేయటం లేదని పైగా ధాన్యాన్ని కటింగ్ చేస్తున్నారని మంథని మండ లం నాగారం సర్పంచ్ బూడిద మల్లేశ్ సోమవారం రాష్ట్ర పౌరసర ఫరాల చైర్మన్ రవిందర్‌సింగ్‌కు ఫోన్‌ద్వార విజ ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాటా్లడుతూ నాగారం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయటం లేదని లారీలు రావటం లేదని ఆయన పేర్కొన్నారు. దీనితో వర్షానికి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొనుగోలు చేసే ధాన్యాన్ని కటింగ్ పేరుతో కోత పెడుతున్నారన్నారు. కొనుగోళ్లు త్వరితగతిన జరిగేవిధంగా చూడాలని అదేవిధంగా ధాన్యం వి క్రయించిన వారికి త్వరిత గతిన డబ్బులు చెల్లించే విధంగా చూడాలని ఆయన కోరారు. ఈ మేరకు చైర్మన్ సానుకూలంగా స్పందించి సమస్యలు లేకుండా చూస్తామని హామి ఇచ్చారు.

# ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి

ఓదెల, ప్రభాత వార్త: ఓదెల మండలం పొత్కపల్లిలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యమ కారులు మాట్లాడుతూ..... రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాలు అందజేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, జిల్లాలోని ఉద్యమకారులు గ్రామాల్లోని ప్రతి అంబేద్కర్ విగ్రహానికి విగ్రహానికి వినతి పత్రం అందజేయాలని, అలాగే తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు 20 శాతం వాటి కేటాయించి ప్రతి నెల పెన్షన్ మంజూరు చేయాలని తెలంగాణ ఉద్యమకారులను స్వతంత్ర్య సమరయోధులుగా గుర్తించాలని కోరారు. ట్రైన్, బస్ పాస్‌లను కల్పించి జార్ఖండ్ రాష్ట్రంలో ఎలాగైతే ఉద్యమ కారులను గుర్తిస్తున్నారో అదే విధంగా తెలంగాణ ఉద్యమకారు లను కూడా గుర్తించాలని హెల్త్ కార్డులు, నామినేటెడ్ పదవులు ఇవ్వాలని, ఉద్యమకారుల బంధు, డబుల్ బెడ్ రూంలు ప్రత్యేక కోటా కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యమ రథసారథి, సిఎం కేసీఆర్ తక్షణమే ఉద్యమకారుల గురించి ఆలోచన చేసే ఉద్యమ కారుల వైపు నిలబడి ఉద్యమ కారులకు న్యాయం చేయాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించడం జరుగుతుందని తెలిపారు. ఆర్టికల్ 3 ప్రకారం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని ఐలయ్య యాదవ్ అన్నారు. నిన్న జరిగిన యువ సంఘర్షణ సభలో కాంగ్రెస్



పార్టీ అమరుల కుటుంబాలకు 25వేల పెన్షన్, ఉద్యమకారులను స్వతంత్ర్య సమరయోధులకు గుర్తించి జూన్ 2న ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇస్తామని చెప్పడం పట్ల ఉద్యమకారుల ఫోరం తరపున హర్షం వ్యక్తం చేశారు. తమ ప్రియతమ ఉద్యమ రథసారథి, సిఎం కేసీఆర్ కూడా అమరుల కుటుంబాలను ఆదుకుని రాష్ట్రం కోసం అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమకారులకు పింఛన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు గుండేటి కుమార్, జంగం కొమురయ్య, పెదిరెడ్డి రాజిరెడ్డి, గట్టు సమ్మయ్య, పెరుమల ఐలయ్య గౌడ్, రవీందర్ రెడ్డి, ఉడుత రాజయ్య, వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా కేంద్రంలో రైతుల బంద్ ప్రశాంతం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త : వరిధాన్యం కొనుగోళ్లలో జాప్యాన్ని నిరసిస్తూ రైతు సంఘ నాయకులు జగిత్యాల బందకు పిలుపునివ్వగా సోమవారం జగిత్యాల బంద్ ప్రశాంతంగా జరిగింది.తెరుచుకొని వ్యాపార సంస్థలు,చిరు వ్యాపారులు,పెట్రోల్ బంకులు,మిల్లర్లు ధాన్యంలో అధిక తూకం వేసి దోచుకోవడాన్ని నిరసిస్తూ రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో బంద్‌కు పిలుపునివ్వగా పెట్రోల్ బంకులు,దుకాణాలు మూసి వేశారు.రైతు సంఘం నాయకులు పట్టణంలో తిరుగుతూ దుకాణాలకు మూసి వేయించారు.ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో 5 నుంచి 10 కిలోల కోత విధిస్తున్నారని కొనుగోలులో జాప్యం జరుగుతుందని



రైతుసంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.జగిత్యాల జిల్లా బందు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పూర్తిగా వ్యాపార వాణిజ్య సంస్థలు మూసివేయగా మధ్యాహ్నం తర్వాత కొన్ని కొన్ని తెరుచుకున్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వానికి మారుపేరు రెడ్డిపల్లి సర్పంచ్

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ పోతుల నర్సయ్య మానవత్వానికి మారుపేరుగా నిలుస్తున్నాడని గ్రామస్థులు అంటున్నారు. సోమవవారం వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కట్ట సదయ్య అనారోగ్యంతో మృతి చెందగా, కుటుంబ సభ్యుల ద్వారా సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ పోతుల నర్సయ్య మృతుని ఇంటికి చేరుకుని పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, తక్షణ ఆర్థిక సహాయం నిమిత్తం 2వేల రూపాయలు అందజేశారు. ఆయన వెంట మండల వికలాంగుల సంఘం అధ్యక్షుడు పైడిమల్ల శ్రీనివాస్, ఇట్టవేన కనకయ్య, సంపత్, కట్ట స్వామి, పోతుల మల్లేష్, ఎలుబాక సదయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు రేషన్ డీలర్ల వినతి

తిమ్మాపూర్,ప్రభాత వార్త: తిమ్మాపూర్ మండల రేషన్ డీలర్ల అధ్యక్షుడు నారదాస్ రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండల తహసీల్దార్ కనకయ్య గారికి సోమవారం జూన్ 5 నుంచి తాము చేపడుతున్న నిరవదిక సమ్మె నోటీస్ అందజేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ తమకు గౌరవ వేతనం అందించి న్యాయమైన డిమాండ్లను త్వరగా నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప అధ్యక్షుడు నగునూరి బాపు(నీల) కార్యవర్గ సభ్యులు శంకర్, మల్లేశం, మల్లయ్య, రాములు, రాజ్‌కుమార్, సుజాత, ప్రేమలత, శ్యాం, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కర్నాటక తరహాలోనే తెలంగాణలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం





మంథని - ప్రభాతవార్త కర్నాటక రాష్ట్రం తరహాలోనే తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయటం ఖాయమని ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. కర్నాటక రాష్ట్ర ఎన్నికల ప్రచార భాద్యతలు నిర్వహించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో కీలక భూమిక పోషించి సోమవారం రాత్రి మంథని నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాట్లాడుతూ కర్నాటక తరహాలోనే ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం రావటం ఖాయమన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనతో ప్రజలువిసిగి పోయారని ప్రజలు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని కోరుకుంటున్నారని ఆయన అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉందని అధికార బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక నిర్ణయాలపైన ప్రజలు మండిపడుతున్నారని ఆయన అన్నారు. మంథని నియోజకవర్గమును రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెలుతామన్నారు. వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో మంథని నియోజకవర్గంలోని రైతాంగానికి అనుకూలంగా నిర్ణయాలు ఉంటాయని వారికి ముందు సమస్యలేకుండా చేయటంతో పాటు ప్రతి ఎకరానికి సాగునీరు అందించే విధంగా చూస్తామన్నారు.

ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు ఘన స్వాగతం

కర్నాటక రాష్ట్ర ఎన్నికల్లో ప్రచార భాద్యతలు స్వీకరించి అక్కడ కాంగ్రెస్ పార్టీ ఘనవిజయానికి కృషిచేసిన మంథని ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి శ్రీదర్‌బాబు సోమవారం మంథని నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా నియోజకవర్గంలోని సబితం నుండి ఆయనకు కాంగ్రెస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. బైక్‌ర్యాలీ నిర్వహించారు. మంథని-పెద్దపల్లి ప్రధానరహదారి అంతా ద్విచక్రవాహనాలతో నిండిపోయింది. సబితం నుండి కమాన్‌పూర్, సెంటనరికాలనీ, బేగంపేట మీదుగా మంథని పట్టణానికి చేరుకోవటానికి దాదాపు 3గంటల సమయం పట్టింది. దారివెంట ఫ్లెక్సీలతో, డిజె సౌండ్స్‌తో, బాణా సంచాలతో భారీ స్వాగతం పలికారు. బైక్‌ర్యాలీలో శ్రీధర్‌బాబు సోదరుడు దుద్దిళ్ల శ్రీనుబాబు స్వయంగా బైక్‌నడిపిస్తూ కార్యకర్తలను ఉత్తేజ పరిచాడు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఐత ప్రకాశ్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, మంథని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్, డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్, జిల్లా కిసాన్‌సెల్ ఛైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆజీంఖాన్, జంజర్ల శేఖర్, పేరవేన లింగయ్యయాదవ్, అయేషాఫాతిమా, కౌన్సిలర్లు పెం డ్రు రమనురేశ్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావుతో పాటు నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు,మైనార్టీ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకుల అనేక మంది పాల్గొన్నారు.

# ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలి

**- అసిస్టెంట్ డైరెక్టర్**

**వీణవంక, ప్రభాత వార్త:**
ప్రజా ప్రతినిధులు, పంచాయతీ అధికారులు గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి ఊరును ఆకర్షణీయంగా తయారు చేయాలని సిడిఆర్ అసిస్టెంట్ డైరెక్టర్ విజయ్ కుమార్ అన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మించుకున్న వ్యక్తిగత మరుగుదొడ్లు, సోక్ పిట్స్, మంచి నీటి టాంక్, స్మశాన వాటిక, సెగ్రిగేషన్ షెడ్, నర్సరీ, పారిశుద్ధ్యం, మొక్కలను సందర్శించారు. అనంతరం రాబోయే వర్షకాలంలో గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలపై పలు సూచనలు సలహాలు చేశారు. ఆయన వెంట డిపిఓ శ్రీలత, ఎంపివో కె. ప్రభాకర్, సర్పంచ్ అంగిడి రాధ, ఉప సర్పంచ్ గెల్లు రమేష్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐ కె. రామకృష్ణ ను కలిసిన జిల్లా ఫోరం అధ్యక్షులు ఐలయ్య



**ఓదెల, ప్రభాత వార్త:**
ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన ఎస్ఐ రామకృష్ణ ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే అందజేసి శాలువాతో సన్మానించారు. ఆయన ఎస్ఐ కి మండల ప్రజలకు మంచి సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండేటి కుమార్, జంగం కొమురయ్య, పెద్దిరెడ్డి రాజిరెడ్డి, గట్టు సమ్మయ్య, పెరుమల ఐలయ్య గౌడ్, రవీందర్ రెడ్డి, ఉడుత రాజయ్య, వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ కళాశాలలో ఇంటర్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**- ప్రిన్సిపాల్ కోల రమేష్**

**చొప్పదండి ప్రభాతవార్త:**
మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించేందుకు విద్యార్థులనుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ కోల రమేష్ తెలిపారు. ఎంపిసి, బైపిసి, సిఇసి, ఎంఇసి గ్రూపులలో దరఖాస్తులను కోరుతున్నట్లు తెలిపారు. ప్రతి గ్రూపులో 40 సీట్లు ఉంటాయని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 25 లోపు వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను చేసుకోవాలని కోరారు. ఆన్‌లైన్‌లో ఎలాంటి ఫీజులు చెల్లించనవసరం లేదని ఉచితంగానే దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు.

## వార్డులలో పారిశుద్ధ్య పనులు




**చొప్పదండి ప్రభాతవార్త:**
పట్టణంలోని 3వ వార్డు, 4వ వార్డులలో ప్రత్యేక పారిశుద్య పనులను మున్సిపల్ కమీషనర్ పి. శాంతికుమార్, 3వ వార్డు మహేశుని సంధ్య మల్లేశం, 4వ వార్డు కౌన్సిలర్ చేపూరి హేమ సత్యనారాయణ ఆద్వర్యంలో ప్రత్యేక పారిశుద్య కార్యక్రమాన్ని నిర్వహించారు. నిలువ ఉన్న మురికి కాలువలను, గడ్డిని పారిశుద్య సిబ్బందితొలగించి శుభ్రం చేశారు. పరిసర ప్రాంతాలలో ఉన్న పిచ్చి మొక్కలను మట్టి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ డి. ప్రశాంత్‌కుమార్, ఇంచార్జీ సానిటరి ఇన్‌స్పెక్టర్ పి. అంజయ్య, జూనియర్ సహాయకులు పి. రవీందర్, ఎన్. రాజయ్య, ఇంచార్జీ సానిటరి సూపర్‌వైజర్ కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భీరన్న ఉత్సవాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**
గొల్ల కురుమల ఆరాధ్యదైవం భీరన్న ఉత్సవాల్లో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం రంగమ్మ పల్లిలో బీరప్ప స్వామి దేవాలయంలో గొల్ల కురుమల ఆరాధ్య దైవమైన బీరన్న ఉత్సవాలు ఘనంగా నిర్వహించగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కౌన్సిలర్ పాతకాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈదురు గాలులతో తీవ్ర నష్టం



**పెగడపల్లి, ప్రభాతవార్త :**
మండలంలో సోమవారం తెల్లవారుజామున మండలంలో పలు గ్రామాలలో వీచిన ఈదురు గాలులకు తీవ్ర నష్టం జరిగింది. ఎల్లాపూర్, నర్సింహునిపేట, రాంబద్రునిపల్లి, కీచులాటపల్లి, ల్యాగలమర్రి గ్రామాలలో 18 ఇళ్లలో రేకుల షెడ్ల పైకప్పులు లేచిపోయాయి. రాంబద్రునిపల్లిలో కోళ్లఫాం పైకప్పు ఎగిరిపోవటంతో 150 కోళ్లు మృతి చెందాయి. ఈదరు గాలులతో మామిడి తోటల్లో కాయలు నేలరాలడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. బాధిత కుటుంబాలను జడ్పీటీసీ కాసుగంటి రాజేంధర్ రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, సర్పంచ్‌లు కోరుకంటి రాజేశ్వర్ రావు, నెరువట్ల బాబుస్వామి, నాయకులు నామ సురేంధర్ రావు పరామర్శించారు.

## కొలనూర్ స్టేషన్ వద్ద రైలు ఢీకొని గుర్తు తెలియని మృతదేహం

**ఓదెల, ప్రభాత వార్త:**
ఓదెల మండలం కొలనూర్ రైల్వే స్టేషన్ సమీపంలో సోమవారం ఉదయం ఒక గుర్తు తెలియని పురుషుడు 30 నుండి 35 సంవత్సరాలు. కొలనూర్ రైల్వే స్టేషన్ డిఎన్ లైన్‌లో వెళ్ళే ఏదో రైలు బండి ఢీకొనుట వలన చనిపోయి ఉండవచ్చని, చనిపోయిన వ్యక్తి వద్ద ఎలాంటి గుర్తింపుకార్డులు లేవని, శవాన్ని గోదావరిఖని గవర్నమెంట్ హస్పటల్ మార్చురీ లో భద్రపరచామని వారు పేర్కొన్నారు. ఏమైనా వివరాలు తెలిసినచో జి. తిరుపతి రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ రామగుండం ఫోన్ నెంబర్ 9949304574, 9440700039 లకు తెలియజేయాలని వారన్నారు.

## ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన పోలీసులు



**మల్యాల, ప్రభాత వార్త:**
మల్యాల మండలంలో సోమవారం వ్యవసాయ శాఖ పోలీసులు ఆధ్వర్యంలో పలు ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా షాపులలో పత్తి, మిర్చి పంటలకు సంబంధించిన విత్తనాల బ్రాండ్లను తనిఖీ చేశారు. అంతేకాకుండా సదరు విత్తనాల కంపెనీలకు స్టాక్‌కు సంబంధించిన కూడా వారు పరిశీలించారు. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. రైతులు కూడా కొనుగోలు చేసిన ఇతరులకు సంబంధించిన రసీదులను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్యాల సాయి, మంద చిరంజీవితో పాటు మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్, ఏఈవో కారుణ్య కుమార్ పాల్గొన్నారు.

## కొండగట్టు ఆలయ పాత ధర్మకర్తలచే ప్రమాణ స్వీకారం..!



**మల్యాల, ప్రభాత వార్త:**
ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న ఆలయ ధర్మకర్తల మండలకి తిరిగి నియామకమైన పాత ధర్మకర్తలే సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఏడాది కాలం పంపిస్తూ ఉన్న ధర్మకర్తల మండలి నియమకానికై నోటిఫికేషన్ జారీ చేయగా ఆశావాహులు తమ బయోడేటా తో దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఆశవాహులకు స్థానం కల్పించకుండా పాత ధర్మాకర్తలకే తిరిగి అవకాశం కల్పిస్తూ అందులో పురుషుని స్థానంలో ఒక మహిళకు కల్పిస్తూ ఆదేశాలు జారీ చేశారు. దీంతో సోమవారం కొండగట్టు ఆలయంలో చొప్పదండి ఎమ్మెల్యే రవి శంకర్ సమక్షంలో పాత డైరెక్టర్లే తిరిగి రెండవ సారి ధర్మకర్తలుగా ప్రమాణీ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కొండగట్టు ఆలయ ఈవో వెంకటేష్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, ముత్యంపేట సర్పంచ్ బద్ధం తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## రైలు ప్రమాదంలో మృతి చెందిన సోను కుమార్

**ఓదెల, ప్రభాత వార్త:**



ఓదెల నుండి కొలనూర్ వెళ్ళే రైల్వే మార్గ మధ్యలో సోమవారం ఉదయం బీహార్ రాష్ట్రం సమస్తిపూర్ జిల్లా ధుడూపూర్ నివాసి అయిన సోను కుమార్ (20) ఒక సంవత్సరం క్రితం కూలీ పనిచేయడానికి కేరళకు వెళ్ళిన వాడు తిరిగి ఇంటికి వెళ్లడానికి ఏదో రైలు బండి ఎక్కి ప్రయాణం చేయుచుండగా ప్రమాదవశాత్తుగా రైలు నుండి కిందపడగా చనిపోయాడు. మృతునికి వివాహం కాలేదని, మృతిని తండ్రి ఇంధన్ ముఖియా చెప్పాడని, రామగుండం రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జి. తిరుపతి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సిఎం కెసిఆర్ రైతు పక్షపాతి

## రైతుల ముసుగులో రాజకీయ కుట్రలు

## బంద్‌లో పాల్గొన్న బిజెపి,కాంగ్రెస్ పార్టీలు

## బంద్ పేరుతో రైతులకు మరిన్ని కష్టాలు

## జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల బంద్‌కు పిలుపునిచ్చింది నిజమైన రైతులు కాదని రైతుల ముసుగులో బిజెపి,కాంగ్రెస్ పార్టీ నేతలు బంద్ నిర్వహించి రైతులను మరిన్ని కష్టాల పాలు చేశారని ఇది గుర్తించిన ప్రజలు స్వచ్ఛందంగా బంద్‌ను తిరస్కరించారని బంద్‌కు ప్రజల్లో స్పందన కరువైందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.సోమవారం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడారు.రైతు పక్షపాతి సిఎం కెసిఆర్‌అని,రాష్ట్రం ఏర్పాటు తదుపరి రైతు సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలను ప్రవేపెట్టారన్నారు.రాష్ట్ర ఏర్పాటుకు ముందు తర్వాత రాష్ట్రంలో వరి దిగుబడిని సరిచూస్తేనే అర్థమవుతుందన్నారు.మోజారిటీ కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి తరుగు కోతలు లేవని,ఎక్కడో ఒక చోట జరిగిన వాటిని చూపుతూ రైతులను తప్పుద్రోవ పట్టించేందుకు ప్రతిపక్ష పార్టీలు కుట్రలకు తెరలేపుతున్నారన్నారు.ఆదివారం చల్‌గల్ కొనుగోలు కేంద్రాల్లో శుభ్రపరిచిన వరిధాన్యంలో ఎలాంటి తరుగు కోతలు లేవంటూ రైతులే చెప్పారన్నారు.రైతుల ముసుగులో కొందరు నేతలు ప్రభుత్వంపై బురదజల్లే యత్నంలో భాగంగా రైతులను తప్పుదోవ పట్టించి రైతులకే అన్యాయం చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు.మిల్లర్లు అన్యాయం చేస్తే మిల్లుల ముందు ప్రతిపక్ష పార్టీల నేతలు ప్రశ్నించాల్సి ఉండగా అలా కాకుండా బంద్ పేరిట రైతులకు అన్యాయం చేస్తున్నారన్నారు.బంద్ ప్రభావం కేవలం పెట్రోల్ బ్యాంకులపైనే పడిందని ఈ విధంగానూ ధాన్యం తరలించే లారీలు డీజిల్ దొరకకుండా చేశారన్నారు.రైతుల ముసుగులో బిజెపి,కాంగ్రెస్ పార్టీల నేతలు బంద్‌కు పిలుపునిచ్చారన్నది ప్రజలు గుర్తించి బంద్‌కు సహకరించలేదని ఎమ్మెల్యే అన్నారు.ఒక రెండు గంటల పాటు బంద్ ప్రభావం కొంతగా కనిపించిందని తదుపరి యదావిధిగా ప్రజాజీవనం కొనసాగిందని ఎమ్మెల్యే చెప్పారు.నల్ల చట్టాలను తెచ్చి రైతులను ముంచే ప్రయత్నం చేస్తే తిరగబడ్డ రైతుల ఆగ్రహానికిఇ జడిసిన ప్రధాని మోడీ దేశ రైతులందరినీ క్షమాపణ కోరాడని ఎమ్మెల్యే గుర్తు చేశారు.పసుపు రైతులను మోసం చేసింది బిజెపి పార్టీ కాదా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు.గత కాంగ్రెస్ పాలకుల హాయంలో రైతులు పురుగుల మందు తాగి ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు.బిజెపి నాయకులకు చిత్తశుద్ధి ఉంటే రంగు మారిన ధాన్యాన్ని ఎఫ్‌సిఐతో కొనిపించాలని ఎమ్మెల్యే ప్రశ్నించారు.రైతు పక్షపాతి ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని,రైతులకు శ్రీరామ రక్ష తెలంగాణ ప్రభుత్వమని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.ప్రతిపక్ష పార్టీల నేతలు ప్రజలకు మేలు చేయకున్నా కీడు చేయరాదని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వేడుకున్నారు.జడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ మాట్లాడుతూ చివరి గింజ వరకు కొనుగోలు చేసేలా ప్రభుత్వం పకడ్బందీగా ఏర్పాట్లు చేసిందన్నారు.అకాల వర్షాలతో ధాన్యం తడిసిన కొనుగోలు చేయాలని సిఎం ఆదేశించారని దావ వసంత తెలిపారు.ఏమైన ఇబ్బందులు కొనుగోలు విషయంలో ఎదురవుతే వెనువెంటనే పరిష్కరిస్తున్నామని తెలిపారు.సంఘాల పేరిట చేపట్టిన బంద్‌ను ప్రజలు ఆదరించలేదని,కేవలం కొన్ని పార్టీల నేతలు స్వార్థ రాజకీయాల కోసం చేపట్టిన రైతుబంద్‌తో రైతులకే నష్టం వాటిల్లిందని అన్నారు.ఈ సమావేశంలో మార్కెట్ కమీటీ మాజీ చైర్మన్ కొలుగురి దామోదర్‌రావు,నక్కల రవీంధర్‌రెడ్డి,జోగినిపల్లి సందీప్‌రావు,జడ్పిటిసి మహేష్,అల్లాల దామోదర్‌రావు,పత్తిరెడ్డి మహిపాల్‌రెడ్డి,బాల ముకుందం,జంబర్తి శంకర్‌లు ఉన్నారు.



# మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్లకు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*



కర్ణాకట రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర ఎన్నికల ఇన్‌ఛార్జిగా బాధ్యతలు వహించి, పార్టీకి ఘన విజయాన్ని అందించి మొదటి సారిగా సోమవారం మంథని వెళ్తున్న మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు పెద్దపల్లి జిల్లా కేంద్రం వద్ద పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణా రావు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో ఘన స్వాగతం పలికారు. ముందుగా భారీ బైక్ ర్యాలీతో ఆయనకు స్వాగతం మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ఘన స్వాగతం పలికారు. అనంతరం గజమాల వేసి సత్కరించి, కాంగ్రెస్ పార్టీకి కర్ణాటకలో ఘన విజయం అందించడం పట్ల అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోమటి రెడద్ది నరేందర్ రెడ్డి, అంతటి అన్నయ్య గౌడ్, భూషణవేన సురేష్ గౌడ్, నూగిల్ల మల్లయ్య, కదర్ల శ్రీనివాస్, మినుపాల ప్రకాష్ రావు, గోపగాని సారయ్య గౌడ్, అరె సంతోష్, భూతగడ్డ సంపత్, చిలుక సతీష్, తాండూరి శ్రీమాన్, తూముల సుభాష్, నెత్తెట్ల కుమార్, బొడ్డుపల్లి శ్రీనివాస్, దొడ్డుపల్లి జగదీష్, కాల్వల శ్రీనివాస్, ఎస్‌కె.అక్బర్, అలీ, బొంకూరి అవినాష్, తుల మనోహర్ రావు, వేగోళం అబ్బయ్య గౌడ్, బండారు సునీల్, పూదరి చందు, ఎండి.రవూఫ్, ఎండి.సర్వర్ పాషా, గంగుల వెంకటేష్, అర్కుటి సంతోష్, గన్నమనేని తిరుపతి రావు, కొమ్ము అభిలాష్, ఖాజా, మసూద్, మేరోజ్, వేముల రాజు, కోల అనిల్, బొడ్డుపల్లి తిరుపతి, ఎంచర్ల తిరుమలేష్, నూజిల్ల వీరేశం, ఎండి.అబ్బు, జహీర్ తదితరులున్నారు.

# 200 కోట్ల నిధులు మాజీ సర్పంచ్‌ల సంక్షేమానికి కేటాయించాలి

## హెల్త్ కార్డులిచ్చి కార్పోరేట్ వైద్యం అందించాలి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

ఐదు సంవత్సరాల సర్పంచ్ పదవి కాలంలో గ్రామాలాభివృద్ధికి,ప్రజలకు మౌళిక వసతుల కల్పన,ప్రజా సంక్షేమానికి పాటుపడి ఆర్థికంగా క్షీణించిన మాజీ సర్పంచ్‌లను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు బోయినిపెల్లి వినోద్‌కుమార్‌ను మాజీ సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బొడ్డు దేవయ్య కోరారు.ఈ మేరకు సోమవారం కరీంనగర్‌లో వినోద్‌కుమార్‌కు సమస్యలు పరిష్కరించేలా చూడాలని మాజీ సర్పంచ్‌లు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బొడ్డు దేవయ్య,కరీంనగర్,జగిత్యాల,పెద్దపెల్లి జిల్లాల అధ్యక్షులు పుప్పాల రఘు,మచ్చ నారాయణ,వేల్పుల మల్లికార్జున రావు,జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధి ఎన్నం కిషన్‌రెడ్డిలు మాట్లాడుతూ ప్రజా సమస్యలు,గ్రామాభివృద్ధి ధ్యేయంగా పనిచేసి అప్పుల పాలై మానసికంగా కృంగిపోయిన ప్రభుత్వాలు మమ్ములను పట్టుంచుకోవడం లేదని వాపోయారు.తెలంగాణ ఉద్యమంలో మేము అధికారంలో ఉండి ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం కోసం అలుపెరుగని పోరాటం చేశామని గుర్తు చేశారు.గత 50 యేళ్లుగా మాజీ సర్పంచ్‌లను ఏ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని తెలంగాణ వ్యాప్తంగా గ్రామానికి ముగ్గురు లేదా నలుగురు మాజీ సర్పంచులున్నారని వారి పరిస్థితుల పట్ల అధ్యయనం చేసి ఆదుకోవాలన్నారు.మాజీ సర్పంచ్‌ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం 200 కోట్ల నిధులు కేటాయించాలని హెల్త్‌కార్డులు అందించి కార్పోరేట్ స్థాయిలో వైద్యం అందించాలని,భూమిలేని వారికి ఎకరం భూమి ఇవ్వాలని,ప్రభుత్వం నియమించే నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర రాజధానితో పాటు జిల్లా కేంద్రాల్లో కమ్యూనిటీ భవనాలు నిర్మించాలని కోరారు.రాష్ట్రంలోని మాజీ సర్పంచులందరికీ 5 వేల గౌరవ పెన్షన్ అందించాలని దేవయ్య రఘు,నారాయణ,కిషన్‌రెడ్డిలు కోరారు.వీరితో పాటు మాజీ సర్పంచ్‌ల సంక్షేమ సంఘం ప్రతినిధులు చంద శంకర్,చందుపట్ల పరంధాములు,గోపగాని సమ్మయ్య,మ్యాకల కార్తీక్‌యాదవ్,బొల్లె గంగారాం,బొక్కల విరారెడ్డి,కందుకూరి ప్రమోద్‌రావు,ఆది మధుసూదన్‌రావు తదితరులున్నారు.



# ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు

*ముత్తారం, ప్రభాతవార్త.*

తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని సీతంపేట సర్పంచ్ పులిపాక నగేష్ అన్నారు. ముత్తారం మండలంలోని సీతంపేట గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్ హాజరు కాగా, ఆయనతో కలిసి సర్పంచ్ పులిపాక నగేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు ద్వారా ఉచితంగా పరీక్షలు నిర్వహించడంతోపాటు కంటి అద్దాలను అందించడం జరుగుతుందని, అవసరమున్న వారికి కంటి ఆపరేషన్లు కూడా చేస్తున్నారని, గ్రామ ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జక్కుల ఓదెలు, మెడికల్ క్యాంప్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సతీష్ కుమార్, డిఈవో సింగల సతీష్, గ్రామ పంచాయతీ వార్డు మెంబర్స్ మామిడి సంపత్, లింగం సారక్క, కో ఆప్షన్ సభ్యులు లింగం మల్లయ్య, మాజీ సర్పంచ్ గంగుల రాజలింగు, రావుల కుమారస్వామి, పంచాయతీ సెక్రటరీ నరేష్, ఎఎన్ఎం ఆర్.స్రవంతి, ఎఎన్ఎం ఎం.శృతి, ఆశా వర్కర్లు విజయ్ కుమార్, కారోబార్ జక్కుల మల్లికార్జున్ తదితరులున్నారు.



# కెజిబివి, యుఆర్ఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలి

## కలెక్టరేట్ ముందు టిఎస్‌యుటిఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*



కెజిబివి, యుఆర్ఎస్‌లలో పని చేస్తున్న ఉపాధ్యాయ, ఉద్యోగులకు సమాన పనికి, సమాన వేతనాలు ఇవ్వాలని టిఎస్‌యుటిఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కంపల్లి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి గద్దె శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కెజిబివి, యుఆర్ఎస్‌లలో పని చేస్తున్న ఉపాధ్యాయ, ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని, అన్ని రకాల సెలవులు మంజూరు చేయాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, టర్మినేషన్ విధానం తొలగించాలని, యూనివల్ గ్రేడ్ ఇంక్రిమెంట్ ఇవ్వాలని తదితర డిమాండ్లతో కలెక్టరేట్ ముందు టిఎస్‌యుటిఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెజిబివి, యుఆర్ఎస్‌లలో పని చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు మంచి ఫలితాలు సాధిస్తున్నా, నైట్ డ్యూటీలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కనీస కనికరం లేకుండా పోయిందని, వేతనాల విషయంలో సుప్రీం కోర్టు తీర్పు ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, వారికి వెంటనే ఎస్‌కి ప్రిన్సిపాల్ వేతనం, పిజిసిఆర్‌టి లెక్చర్ వేతనం, సిఆర్‌టికి స్కూల్ అసిస్టెంట్ వేతనం, ఇతర సిబ్బందికి కేడర్కు అనుగుణమైన వేతనం వర్తింపజేయాలని, తదితర డిమాండ్లను వెంటనే అమలు చేయాలని అన్నారు. సమస్యలను పరిష్కరించకపోతే జూన్ 1, 2వ తేదీలలో ప్రజాప్రతినిధుల ద్వారా నివేదనలు పంపుతామని, అప్పటికీ స్పందించకపోతే హైదరాబాద్‌లో జూన్ 8న మహాధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్‌కు వినతి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజయ్య, కోశాధికారి గట్టు శ్రీనివాస్, స్పెషల్ ఆఫీసర్లు సతీష్, మాధవి, ఉపాధ్యాయులు శ్రీమన్నారాయణ, రాజేందర్, సావిత్రి, రహీం, మమత, స్నేహలత, అపర్ణ, జ్యోతి, అరుణ, మంజూల, జోష్ణ, లక్ష్మి, నీలిమ, స్వరూప, కవిత, ఎఎన్ఎం విజయ నిర్మల, నైట్ వాచ్‌మెన్ మమత, హెడ్ కుక్ స్వర్ణ తదితరులున్నారు.

# పండుగ వాతావరణంలో సిఎం కప్ జిల్లా స్థాయి పోటీలు

## - కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ

గోదావరిఖని, ప్రభాతవార్త.

పండుగ వాతావరణంలో ఘనంగా సిఎం కప్ 2023 జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. సోమవారం గోదావరిఖని జవహార్ లాల్ నెహ్రూ స్టేడియంలో 3 రోజులపాటు నిర్వహించిన జిల్లా స్థాయి సిఎం కప్ క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ మానసిక ఉల్లాసం కలిగించే క్రీడల పట్ల యువత ఆసక్తి పెంచేందుకు ప్రభుత్వం యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో సిఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తుందని అన్నారు. జిల్లాలో మే 15 నుంచి 17 వరకు అన్ని మండలాల పరిధిలోనిగ్రామీన ప్రజలను, యువతను భాగస్వామ్యం చేస్తూ 5 రకాల క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలను మూడు రోజుల పాటు జవహల్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించడం



జరుగుతుందని తెలిపారు. మొత్తం 11 రకాల క్రీడా పోటీలను మూడు రోజుల పాటు నిర్వహించి విజేతలను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీఓ వెంకట మాధవ రావు, పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు, సంబంధిత జిల్లా అధికారులు తదితరులున్నారు.

# లాంఛనంగా టిపిఎస్‌యుటిఎఫ్ సంక్షేమ నిధి పథకం ప్రారంభం

పెద్దపల్లి, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా శాఖ పక్షాన సోమవారం జిల్లా విద్యాధికారి కార్యాలయంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి పిఎం షేక్, జిసిడిఒ జోష్న లత చేతుల మీదుగా టిపిఎస్‌యుటిఎఫ్ సంక్షేమ నిధి పథకం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దె శ్రీనివాస్ మాట్లాడుతూ టిపిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో టిపిఎస్‌యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి పథకం ప్రారంభమైందని, ఉపాధ్యాయుల మధ్య ఐకమత్యం, పరస్పర సహకారం, సంఘీభావం పెంపొందించేందుకు, మరణించిన ఉపాధ్యాయుని కుటుంబానికి ఆర్థికంగా చేయూత నిచ్చి ఆదుకోవడానికి టిపిఎస్‌యుటిఎఫ్ వినూత్న పథకాన్ని అమలు చేయడానికి సంకల్పించిందని అన్నారు. ఈ సందర్భంగా టిపిఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దె శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు కాంపల్లి లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి రాజయ్య, కోశాధికారి గట్టు



శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు ఎండి.రహీం మొదట ఈ పథకంలో లాంఛనంగా చేరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల బాధ్యులు, కెజిబివి స్పెషల్ ఆఫీసర్లు, పిజిసి ఆర్పీలు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

# తూకంలో తేడాలోస్తే కఠిన చర్యలు..

## -కనగర్తి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ
## -రైతులకు ఇబ్బందులు కలిగించవద్దు
## -కోనరావుపేట ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య
## -వార్త కథనానికి స్పందన

కోనరావుపేట,ప్రభాతవార్త

వరి ధాన్యం కొనుగోళ్ల కేంద్రంలోకి రైతులు తీసుకవచ్చిన ధాన్యంను తూకం వేయడంలో తేడాలోస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కోనరావుపేట సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్యయాదవ్ అన్నారు. సోమవారం కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వైస్ చైర్మన్ అనపాటి భూంరెడ్డితో కలిసి తనిఖీ చేశారు. వార్త దినపత్రికలో 'తరుగు పేరిట రైతులకు కుచ్చుటోపి' అనే శీర్షిక ప్రచురితం కావడంతో స్పందించిన చైర్మన్ బండ నర్సయ్యయాదవ్ కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి పంటను కొనుగోలు చేసేందుకు కోనరావుపేట ప్యాక్స్ ఆధ్వర్యంలో 12 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అందులో ఇప్పటి వరకు 75 వేల క్వింటాళ్ల వరి ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. 48 వేల క్వింటాళ్ల ధాన్యంను ట్యాబ్ ఎంట్రీ చేయడం జరిగిందన్నారు. అకాల వర్షాలతో రైతులు పూర్తిగా నష్టపోయారని, రైతులు ఆశించినంతగా



దిగుబడులు రాలేవన్నారు. లారీల కొరత, మిల్లర్ల అలసత్వంతో కొనుగోలు కేంద్రాల్లోనే తూకం వేసి బస్తాలు నిల్వ ఉండడంతో తరుగు ఏర్పడుతుందన్నారు. ఇదే సమయంలో మిల్లర్ల నుంచి సీజీ బియ్యం తెవాలని ప్రభుత్వం ఒత్తిడి తీసుకరావడంతో లారీల కొరత ఏర్పాడుతుందన్నారు. అందుకే రైతులకు ఎలాంటి నష్టం వాటిల్ల కుండా అన్ని చర్యలు తీసుకుంటామని, తూకంలో మోసాలు జరిగితే తమ దృష్టికి తీసుకవస్తే చర్యలు తీసుకుంటామన్నారు. మరో పదిహేను రోజుల్లో కేంద్రాల్లోని వరి ధాన్యంను మిల్లులకు తరలించే చర్యలు చేపట్టామన్నారు. దీనికి రైతుల నుంచి పూర్తి సహకారం అందించాలన్నారు. ఆయన వెంట వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి, రైతులు లచ్చిరెడ్డి తదితరులు ఉన్నారు.

# మృతుల కుటుంబాలు పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల,ప్రభాతవార్త :

జగిత్యాల అర్బన్,మండల మోతె గ్రామంలో ఇటీవల మరణించిన బుర్రవేణి నడిపి గంగారాం యాదవ్,ఎరుకల ఎల్లవ్వ,ఐలేని శ్రీనివాసరావు,మానుగ పెద్ద గంగారాంయాదవ్,సంగేపు రాజవ్వ,వివిధ కారణాలతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆరుముళ్ల నర్సయ్య,ప్రమాదవశాత్తు గాయపడగా పరామర్శించిన జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్.వెంట జెడ్పిటిసి మహేష్,మాజీ ఎంపిసి చైర్మన్ దామోదర్‌రావు,రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం,రైతు బంధు మండల కన్వీనర్ శంకర్,అర్బన్ మండలం యూత్ అధ్యక్షులు మతులపురం శేఖర్,ఎస్సీ సెల్ అధ్యక్షులు ముత్తయ్య,మండల ఉప అధ్యక్షులు తుమ్మ గంగాధర్,గ్రామ శాఖ అధ్యక్షులు చంద్రమౌళి, అంజయ్య, రాకేష్, రవి, గంగాధర్, నాయకులు, తదితరులు ఉన్నారు.



# తుది జాబితాపై అభ్యంతరాలు తెలిపేందుకు ఈ నెల 27 వరకు గడువు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలో మహిళా హబ్‌లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి రూపొందించిన తుది జాబితాపై అభ్యంతరాలను తెలిపేందుకు మే 27 సాయంత్రం 5గంటల వరకు గడువు ఉందని జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. మే 27 సాయంత్రం 5గంటల లోగా సమీకృత కలెక్టరేట్‌లోని రూమ్ నెంబర్ 114లో అభ్యంతరాలు తెలియజేయాలని ఆయన పేర్కొన్నారు.

# సింగరేణి అధికారులకు బిఎంఎస్ నేతల వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



దేశంలో పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి కోసం మరింత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్దేశించుకున్నప్పుడు సింగరేణి గనుల్లో కార్మికుల రక్షణ, భద్రత నియమాలు, చట్టాలను కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిఎంఎస్ ఆధ్వర్యంలో ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో వినతి పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఆకుల హరీష్, తాట్ల లక్ష్మయ్య, పెంచాల వెంకటస్వామి, నీలం శ్రీనివాస్, సంఘాని సాంబయ్య, శ్యాంసుందర్, చీకట్ల మల్లేశం, అచ్చయ్య తదితరులున్నారు.

# నగర పాలక కార్యాలయం ముందు ఎర్రటెండలో మోకాళ్లపై కార్పొరేటర్ నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 32వ డివిజన్ అభివృద్ధి విషయంలో అధికారులు, కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తున్నారని నగర పాలక సంస్థ కార్యాలయం ముందు ఎర్రటెండలో ఆ డివిజన్ కార్పొరేటర్ అయిత శ్రీనివాస్ మోకాళ్లపై సోమవారం నిరసన వ్యక్తం చేశారు. సుమారు గంట పాటు నిరసన తెలిపి అధికారులు, కాంట్రాక్టర్ల తీరుపై మండిపడ్డారు. డివిజన్‌కు కేటాయించిన 45లక్షల రూపాయల పనులను వెంటనే చేపట్టాలని, మళ్లీ ఎన్నికలకోడ్ వస్తే పనులు ఆగిపోతాయని, దీనిపై ఎన్నిసార్లు విన్నవించి అధికారులు పట్టించుకోవడం లేదని, కాంట్రాక్టర్లు కానరావడం లేదని అన్నారు. వెంటనే పనులు ప్రారంభించాలని, లేకపోతే ప్రతీ రోజూ కార్పొరేషన్ కార్యాలయం ముందు నిరసన తెలుపుతానని హెచ్చరించారు.

# ఐదుగురిని బైండోవర్ చేసిన పెద్దపల్లి పోలీసులు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పట్టణ కేంద్రంలో ఐదుగురు వ్యక్తులు జులాయిగా తిరుగుతూ ప్రజల వ్యక్తిగత స్వేచ్ఛకు, ప్రశాంత వాతావరణం, ప్రశాంతికి భంగం కలిగించే విధంగా ప్రవరిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్న వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి ఎస్ఐ మహేందర్ సోమవారం కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ ఐదుగురిని బైండోవర్ చేశారు.

# ప్రజావాణి సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి





**- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలను అధిక ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ మంద మకరంద్‌తో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి వస్తారని,అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 21 ఫిర్యాదులు,వినతుల వచ్చాయి. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు,కలెక్టరేట్ పర్యవేక్షకులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఆర్జీలకు సత్వర పరిష్కరం చూడాలి

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ప్రజావాణిలోని పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయంలో నిర్వంహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 34 ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహిరించడంతో పాటు సమస్యల పరిష్కారినికి ప్రాధాన్యత ఇవ్వలని అన్నారు. ఈ ప్రజావాణిలో ఆర్‌డివో శ్రీనివాస్ రావు, పవన్‌కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# గ్రీవెన్స్‌డే కార్యాక్రమంలో ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ప్రజల వద్ద ఫిర్యాదులను స్వీకరించిన ప్రతి ఫిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి సోమవారం ఉదయం 10గంటల నుండి 3గంటల వరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్‌డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్‌డే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి 20 ఫిర్యాదులు స్వీకరించి అయా పోలీస్ స్టేషన్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూతగాదాలు, ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం,నిబందనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు. ఫ్రెండ్లీ పోలీంగ్ నిర్వహిస్తునే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు.

# వైద్యులకు, ఏఎన్ఎంలకు డిజిటల్ రక్తపోటు తనిఖీ మిషన్లు పంపిణీ

**- జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** డిజిటల్ బిపి మిషన్ ద్వారా ప్రజలకి రక్తపోటు నియంత్రణలో ఉందో లేదో తెలుసుకోవడానికి సులువు అవుతుందని జిల్లా కలెక్టర్ కర్ణన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర, పట్టణ ఆరోగ్య కేంద్ర, ఎన్సీడీ క్లినిక్స్ వైద్యాధికారులకు, జిల్లాలోని ఆరోగ్య కార్యకర్తలు(ఏఎన్ఎంస్) అందరికీ డిజిటల్ బిపి ఆపరేటర్స్ కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. డిజిటల్ బిపి మిషన్ ద్వారా బ్లడ్ ప్రెషర్ నియంత్రణలో ఉందో లేదో బిపి స్థాయిని ఎటువంటి ఇబ్బంది లేకుండా ఖచ్చితంగా తెలుసుకోవచ్చని అన్నారు. వీటి ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకి రక్తపోటు చెక్ చేయడానికి సులువు అవుతుందని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే.లలితాదేవి మాట్లాడుతూ.. ఈ బీపీ ఆపరేటర్స్ నాన్ కమ్యూనికేబుల్ డీసీస్ కార్యక్రమంలో భాగంగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కరీంనగర్, శిక్షణ జాయింట్ కలెక్టర్ నవీన్ నికోలస్, వైద్యులు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.



## పోటీ పరీక్షలు రాసే అభ్యర్థుల కోసం తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖ చిత్రం-2023

**- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పోటీ పరీక్షలు రాసే అభ్యర్థులకు తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖ చిత్రం-2023 పుస్తకం ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష తెలిపారు. సోమవారం జిల్లా సమీకృత సముదాయాల భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తెలంగాణ సమాజిక ఆర్థిక ముఖ చిత్రం-2023 పుస్తకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రూ.నెం.117 లో గల జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయం, జగిత్యాలలో రూ.150 చెల్లించి పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత,మంద మకరంద్,జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పూర్ణచందర్‌రావు పాల్గొన్నారు.

## అధిక ఫీసులు వసూలు చేస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జాతీయ మానవ హక్కుల మండలి ఆధ్వర్యంలో,రాష్ట్రంలో ఉన్న విద్యాలయాలు వసూలు చేస్తున్న అధిక ఫీజులపై జిల్లా కలెక్టర్,విద్యాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నక్క గంగారాం,కన్వీనర్ కొక్కుల ప్రభాకర్,ప్రధాన కార్యదర్శి బొజ్జ ప్రకాష్,కార్యదర్శి పల్లికొండ అనిల్,సభ్యురాలు సాతరపు పద్మ పాల్గొన్నారు.

## క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధిస్తాం

**- ర్త్రాష బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**

**కరీంనగర్ ప్రభాతవార్త** చిన్నవయస్సు నుండే శారీరక, మానసిక శ్రమను కలిగించే క్రీడలలో చురుకుగా పాల్గొంటే రాబోయే రోజులలో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండగలరని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి సీఎం కప్ 2023 క్రీడలను రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ.. చిన్నతనం నుండే క్రీడల్లో చురుకుగా పాల్గొంటే భవిష్యత్తులో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఎదుగుతారని తెలిపారు. శారీరకంగా, మానసికంగా దృడత్వాన్ని సాధించాలంటే యువతకు క్రీడలపై ఆసక్తి ఉండాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధ్యానత ఇస్తు మట్టిలో మణిక్యాలను వెలికితీసే క్రమంలో సీఎం కప్ 2023 క్రీడలను శ్రీకారం చుట్టిందని తెలిపారు. అందులో భాగంగా గ్రామీణ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు క్రీడా పోటీలను నిర్వహిస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, నగర మేయర్ వై.సునీల్‌రావు మాట్లాడుతూ.. క్రీడల్లో ప్రతిభను చాటే వారందరికి సీఎం కప్ ఒక గొప్ప అవకాశమని, క్రీడాపోటీలను ఎండతీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఉదయం, తిరిగి సాయంత్రం సమయంలో మాత్రమే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్రీడల్లో పాల్గొనడానికి వచ్చిన వారికి నగరపాలక సంస్థ తరపున మధ్యాహ్నాం భోజన వసతిని కూడా కల్పించడం జరుగుతుందన్నారు. క్రీడాకరులు వారి ప్రతిభను కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాలన, మున్సిపల్ కమీషనర్ సేవా ఇస్లావత్, ట్రైని ఐపిఎస్ మహేందర్ బాబా సాహెబ్, క్రీడాల అభివృద్ధి శాఖ అధికారి కె.రాజవీర్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారలు పాల్గొన్నారు.

